Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 273 | హైదరాబాద్ | సోమవారం 17 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## కేంద్ర క్యాబినెట్‌లోకి యువత, మహిళలు?

### ప్రధాని అధ్యక్షతన నేడు భేటీలో నిర్ణయానికి అవకాశం

- శాసనపరమైన ఏజెండాలపై సమీక్ష
- ఆర్థిక, పరిపాలనా చర్యలపై నిర్ణయాలు
- ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ప్రకటించిన 6 నిర్ణయాలపై సుధీర్ఘ సమీక్ష

- 2లో

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు (సోమవారం) నిర్వహించనున్న కేంద్ర క్యాబినెట్ భేటీలో మంత్రి వర్గంలో మహిళలు, యువత కు దక్కే అవకాశం ఉన్నట్లు బీజేపీ పార్టీ సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.



# టిమ్స్ ప్రారంభం

## ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రభుత్వ ఆస్పత్రి.. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు
- కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా టిమ్స్ సనత్‌నగర్
- 1,082 పడకలు.. అందులో 300 ఐసీయూ బెడ్స్
- 31 మేజర్ ఆపరేషన్ థియేటర్లు
- 12 నిమిషాల్లో పరీక్షల నమూనాల తరలింపు
- 75 శాతం నీటి పొదుపుతో గ్రీన్ ఆస్పత్రి

సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సనత్‌నగర్ లో నిర్మించిన ప్రతిష్ఠాత్మక డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డిఆర్ ఎం సీ ఆర్ టిమ్స్)ను ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రభుత్వ వైద్యరంగంలో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా టిమ్స్ సనత్‌నగర్ రూపుదిద్దుకుంది. ప్రభుత్వ రంగంలో ఒకే దశలో నిర్మించిన అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. 22.6 ఎకరాల విస్తీర్ణంలో, 11.70 లక్షల చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణంతో ఈ సమగ్ర వైద్య సముదాయాన్ని అభివృద్ధి చేశారు. క్లాసిక్ ఆర్కిటెక్చర్‌తో నాలుగు బ్లాకులుగా నిర్మించిన టిమ్స్ 75 శాతం నీటి పొదుపుతో ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సాధించింది. ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా దీన్ని తీర్చి దిద్దారు. ఈ ఆసుపత్రిలో రోగులకు సమగ్ర వైద్య సేవలు అందనున్నాయి. ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ రంగంలో నిర్మితమైన టిమ్స్ లో ఏర్పాటు చేయటం విశేషం. ఈ వ్యవస్థ ద్వారా రోగుల నుంచి పరీక్షలు చేసేందుకు సేకరించిన నమూనాలు ఒకటి నుంచి రెండు నిమిషాల్లోనే సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేరతాయి. సాధారణంగా ప్రభుత్వ ఆస్పత్రుల

- మిగతా 2వ పేజీలో

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు గుడ్ న్యూస్

### ఈనెల 31 వరకు అడ్మిషన్ గడువు పెంపు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా )

ఇంటర్మీడియట్ కోర్సులలో ఇంకా చేరని విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తూ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి గడువు ఈ నెల 15వ తేదీతో ముగిసినప్పటికీ, ప్రవేశాలను పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన అభ్యర్థనలకు స్పందిస్తూ లిబోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ గడువును 31వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించారు.



ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే గత రెండు నెలలుగా అందుబాటులో ఉన్న సీట్లలో సగం భర్తీ కాకుండానే ఉండిపోవడం గమనార్హం. ఈ దశలో ప్రవేశాలను ఖరారు చేయాలని బోర్డు అధికారులు సమీక్షా సమావేశాల ద్వారా సిబ్బందిని కోరుతున్నప్పటికీ, గురుకులాల ప్రాబల్యం ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు

- మిగతా 2వ పేజీలో



## కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

### నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపు

- 2లో

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.

# కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ ఉపశమనం!

## రూ.1,090 కోట్లతో హెచ్-సిటీ ప్రాజెక్టు పనులు.. సిగ్నల్ రహిత ప్రయాణమే లక్ష్యం

- 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌ల నిర్మాణం
- ట్రాఫిక్ రద్దీ నివారణకు బృహత్తర ప్రణాళిక
- 18 నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే అమలు

మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీకి చెక్ పెడుతూ, నగర రవాణా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటి) ప్రాజెక్టును చేపట్టింది.



(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

అందులో భాగంగా, నగరంలోని అత్యంత కీలకమైన కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న 6 ప్రధాన జంక్షన్లలో రూ. 1,090 కోట్ల అంచనా వ్యయంతో 7 మల్టీ-లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్లు, 7 డైరెక్షనల్ అండర్‌పాస్‌లు మొత్తం 14 నిర్మాణాల బృహత్తర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ఈ నిర్మాణ పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా శరవేగంగా పూర్తి చేసి, త్వరితగతిన ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నెల 18వ తేదీ నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్-వే ట్రాఫిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ వన్-వే అమలుపై నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా, నిర్మాణ సమయాన్ని గణనీయంగా తగ్గించేందుకే

- మిగతా 2వ పేజీలో



## సోనియా క్షమాపణలు చెప్పాల్సిందే

### వందేమాతరం మధ్యలోనే ఆపడం సరికాదు

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫైర్

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పాపాలను ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని, వందేమాతరం ఎందుకు మధ్యలోనే ఆపారని, వెంటనే 140 కోట్ల మంది దేశ ప్రజలకు చేతులు జోడించి క్షమాపణలు చెప్పాలని కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా డిమాండ్ చేశారు.

- 2లో



- 2లో

## వదల బొమ్మాళీ!

### కాంగ్రెస్‌కు తలనొప్పిగా రాజగోపాల్‌రెడ్డి

- వివాదాస్పదమవుతున్న విమర్శలు.. ఆరా తీసిన అధిష్ఠానం
- ప్రతిపక్షాలకు ఊతం ఇస్తున్న వ్యాఖ్యలు

సమర్థిస్తున్నామన్న కేసీఆర్.. బీజేపీ సైతం రాజగోపాల్‌కే ఓటు.. వేటు వేస్తారా? వేచి చూస్తారా?.. ఆసక్తిగా అధిష్ఠానం నిర్ణయం



## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి

### అంగరంగ వైభవంగా వేడుకలు.. వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

బిచ్కుంద, ఆగస్టు 16 (ప్రజాతీర్పు)

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఐదీూ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ విందుకు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చారు. అభిమానులు బారులు తీరి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం

- మిగతా 2వ పేజీలో

# నేడు డాక్టర్ ఎంసిఆర్ టిమ్స్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)



అభివృద్ధి దశలవారీగా సంవత్సరాలపాటు కొనసాగు తుంటుంది. అందుకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌ను ఒకే దశలో, ఒకే మాస్టర్‌ప్లాన్ కింద సంపూర్ణ సూపర్ స్పెషాలిటీ వైద్య సముదాయంగా ప్రభుత్వం తీర్చిదిద్దింది. ఆస్పత్రిలో మొత్తం 1,082 పడకలు, అందులో 300 ఐసీయూ పడకలు ఉన్నాయి. మొత్తం పడకల్లో దాదాపు 30 శాతం ఐసీయూలకు కేటాయించడం ద్వారా అత్యవసర, క్లిష్ట వైద్య సేవలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం ఈపీసీ విధానంలో నిర్మించే బాధ్యతను లిమేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్)లికు అప్పగించింది. సివిల్ నిర్మాణాలు, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ (ఎంఈపీ) వ్యవస్థలతోపాటు ఆధునిక వైద్య పరికరాలు, సాంకేతిక సదుపాయాలను ఎంఈఐఎల్ సమకూర్చింది.

### నాలుగు బ్లాకులు.. సమగ్ర వైద్య సేవలు

ఆస్పత్రిని నాలుగు ప్రధాన బ్లాకులుగా ప్రభుత్వం నిర్మించింది. మొత్తం 31 మేజర్, 6 మైనర్ ఆపరేషన్ థియేటర్లు ఇందులో ఉన్నాయి. డయాగ్నస్టిక్స్ విభాగంలో 17 పాథాలజీ ల్యాబ్‌లు, 12 మైక్రోబయాలజీ ల్యాబ్‌లు, 10 బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లు, 5 ప్రత్యేక ల్యాబ్‌లు ఉన్నాయి.

**బ్లాక్-ఏలో** అత్యవసర సేవలు, 15 ఆపరేషన్ థియేటర్లు, 30 ఐసీయూ బెడ్లు, సెంట్రల్ స్టెరైల్ సర్వీస్ విభాగం ఉన్నాయి.

**బ్లాక్-బీలో** ఓపీ రిజిస్ట్రేషన్, సెంట్రల్ ఫార్మసీ, కార్డియాక్ ఆపరేషన్ థియేటర్, లీనాక్ ఆధారిత న్యూక్లియర్ మెడిసిన్ విభాగం, రెండు క్యాథ్‌ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.

**బ్లాక్-సీలో** రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్‌లు, సాధారణ, ప్రైవేట్ వార్డులు, వీఐపీ సూట్లు ఉన్నాయి.

**బ్లాక్-డీలో** పరిపాలన, విద్యా విభాగాలతోపాటు 200 మంది కూర్చునే ఆడిటోరియం ఉంది.

### నిమిషాల్లోనే రక్త నమూనాలు..ఏఐ ఆధారిత పైప్ వ్యవస్థ

టిమ్స్ సనత్‌నగర్‌లో అత్యంత ప్రత్యేకమైన సాంకేతిక సదుపాయాల్లో ఏఐ ఆధారిత న్యూమాటిక్ ట్యూబ్ వ్యవస్థ ఒకటి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో దేశంలోనే తొలిసారిగా ఈ తరహా వ్యవస్థను టిమ్స్ సనత్ నగర్ లో ఏర్పాటు చేశారు. సీల్డ్ ట్యూబ్‌లు, గాలి ఒత్తిడితో రక్త నమూనాలు, మందులు, వైద్య నివేదికలు, అత్యవసర వినియోగ వస్తువులను వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్‌లు, ఫార్మసీ, బ్లడ్ బ్యాంక్‌ల మధ్య కేవలం 12 నిమిషాల్లో ఈ విధానం ద్వారా తరలించవచ్చు. దీంతో పరీక్షల ఫలితాల కోసం పట్టే సమయం తగ్గడంతోపాటు కలుషితమయ్యే ప్రమాదం కూడా తగ్గుతుంది.

### ఆరు కీలక విభాగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

అవయవ మార్పిడి, కార్డియాక్ సైన్సెస్, ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, నెఫ్రాలజీ, ట్రామా కేర్ వంటి ఆరు ప్రధాన రంగాల్లో టిమ్స్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రభుత్వం తీర్చిదిద్దింది. కిడ్నీ, కాలేయం, గుండె, బహుళ అవయవ మార్పిడి సేవలకు ఇక్కడ అవకాశం ఉంది. ఆధునిక కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్సలు, లీనాక్ ఆధారిత రేడియోథెరపీ, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ బ్యాకప్‌తో 30 క్లినికల్ విభాగాలు అందుబాటులో ఉన్నాయి.

### అత్యాధునిక స్కానింగ్ సదుపాయాలు

ఆస్పత్రిలో 3.0 టెస్లా ఎంఆర్ఐ, 128-స్లైస్ సీటీ స్కానర్, అధునాతన మామోగ్రఫీ యూనిట్, 5 ఎక్స్‌రే యంత్రాలు ఏర్పాటు చేశారు. రోగులతో వచ్చే సహాయకుల కోసం జీ+5 అంతస్తుల్లో నిర్మించిన ధర్మశాలలో 200 మందికి వసతి కల్పించేలా సదుపాయాలు ఉన్నాయి. 30 మృతదేహాల సామర్థ్యంతో మార్చురీతో పాటు, కేంద్ర వంటశాల, లాండ్రీ,, వైద్య వాయు (మెడికల్ ఆక్సిజన్) పైప్‌లైన్ వ్యవస్థలకు ప్రత్యేక బ్లాకులు ఇందులో నిర్మించారు.

### 75 శాతం నీటి పొదుపు.. ఐజీబీసీ గోల్డ్ రేటింగ్

టిమ్స్ సనత్‌నగర్ నిర్మాణంలో పర్యావరణహిత సాంకేతికతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఈ విధానం ద్వారా 75 శాతం నీరు ఆదా ఐంది . తగిన సామర్థ్యంతో ఎస్టీపీ, ఈటీపీలు ఏర్పాటు చేసి మురుగునీరు, వ్యర్థ ద్రవాలను ఈ ఆసుపత్రిలో శుద్ధి చేయనున్నారు. వర్షపు నీటిని సేకరించి యార్డ్ వాటర్ సంప్‌ల ద్వారా మొక్కలు, గ్రీన్ కారిడార్లకు వినియోగించే విధానం టిమ్స్ సనత్ నగర్ లో అమలుకానుంది. పర్యావరణహిత నిర్మాణం, ఇంధన సామర్థ్య వ్యవస్థల కారణంగా ప్రాజెక్టుకు ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ లభించింది.

### 35 లక్షల సురక్షిత పని గంటలు

నిర్మాణ సమయంలో 35 లక్షల సురక్షిత పని గంటలు నమోదు చేసినట్లు ఎంఈఐఎల్ గ్రూప్ తెలిపింది. ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిర్మాణాన్ని పూర్తి చేయడం ద్వారా వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సంస్థ పేర్కొంది.

### ప్రభుత్వ వైద్యరంగంలో కొత్త ప్రమాణం

హైదరాబాద్ నడిబొడ్డున క్లాసిక్ ఆర్కిటెక్చర్‌తో కాంక్రీట్ నిర్మాణంగా రూపుదిద్దుకున్న టిమ్స్ సనత్‌నగర్ ప్రభుత్వ వైద్యరంగంలో భారీ స్థాయి మౌలిక వసతులు, అత్యాధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, భద్రతను సమన్వయం చేసిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలిచింది. సామాన్య ప్రజలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో లభించే స్థాయి అధునాతన వైద్య సేవలను ప్రభుత్వ వ్యవస్థలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యానికి ఈ ఆస్పత్రి ప్రతీకగా నిలవనుంది. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా ప్రైవేటు కార్పొరేట్ వైద్య సంస్థలకు దీటైన స్థాయిలో ఆధునిక, సూపర్ స్పెషాలిటీ సేవలు అందించగలవని ఈ ప్రాజెక్టు చాటిచెబుతోందని వైద్య రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వదల బొమ్మాళీ!

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)





మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన మంత్రిపదవి ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేయడంతో పాటు పార్టీ పెద్ద నేతలే టార్గెట్‌గా విమర్శలు చేస్తున్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాస్పదం అయ్యాయి. ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం సమర్థించారు. బీజేపీ కూడా రాజగోపాల్‌రెడ్డి చెప్పిన విషయంలో వాస్తవముందని ఎండార్స్ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఆయనపై సీరియస్‌గా ఉంది. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఏఐసీసీ కూడా ఈ విషయంపై ఆరా తీసినట్లు సమాచారం. రాజగోపాల్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం పైన పార్టీ హైకమాండ్ కు నివేదికలు వెళ్లాయి. వీటి పైన రాష్ట్ర ఇంఛార్జ్ నుంచి ఏఐసీసీ ఆరా తీసినట్లు తెలుస్తోంది. దీంతో.. రాజగో పాల్ పై హైకమాండ్ తీసుకునే నిర్ణయం పై ఉత్కంఠ కొనసాగుతోంది. అసలేమైంది.. "ఆంధ్రా నేతల మోచేతి నీళ్లు తాగిన వారు, కాంగ్రెస్ పార్టీతో సంబంధమే లేని వారు నేడు తెలంగాణను ఏలుతున్నరు. వారే ప్రభుత్వంలో కీలక పదవులు అనుభవిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేనోళ్లు కూడా పెద్ద పెద్ద పదవుల్లో ఉన్నారు. ఇది సహించరానిది.." అంటూ రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలంగా మారాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు దోచుకుంటున్నారని సంచలన ఆరోపణలు చేశారు. 'దోపిడీదారుల వెంటపడుతాం. ఆ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం' అని హెచ్చరించారు. దీంతో.. ఈ వ్యాఖ్యల పైన పార్టీ ముఖ్య నాయకత్వం సీరియస్ అయింది. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యల వివాదం పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. హైకమాండ్ తో మాట్లాడుతున్నామని చెప్పారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన హామీ ఉందని..ఆ విషయం పైన ఢిల్లీకి వెళ్లి మాట్లాడుకోవచ్చని సూచించారు. ఆయనకు హామీ ఇచ్చినట్లు తనకు సమాచారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఎవరి హద్దులో వారు ఉండాలని .. ఎవరైనా సరే గీత దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పార్టీ ఎప్పుడు ఎవరి సేవలు వాడుకోవాలో తెలుసని వ్యాఖ్యానించారు. ఎవరైనా ఏ వేదిక పై ఎలా మాట్లాడాలో అలాగే మాట్లాడాలని పేర్కొన్నారు. గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాజగోపాల్ రెడ్డి పైన ఢిల్లీకి నివేదికలు వెళ్లాయి. తరువాత రాహుల్ గాంధీతో రాజగోపాల్ భేటీతో సమస్య సర్దుమణిగింది.

అంతకు ముందు కూడా..

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అంతకు ముందు కూడా పార్టీలోని ముఖ్యనేతలపై, ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రవ్యాఖ్యలు చేశారు. అయినా సరే రాజగోపాల్ రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదు. అయితే, తాజాగా రాహుల్ గాంధీ నాయకత్వంలో తాను కాంగ్రెస్ పార్టీలో ఉంటానని, బయట నుంచి వచ్చిన వ్యక్తుల వల్ల నిజమైన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు సంచలనం రేపాయి. అయితే, తాను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడూ విమర్శించలేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. బయట నుంచి వచ్చిన వ్యక్తులు ఆధిపత్యం చలాయిస్తున్నారంటూ పరోక్షంగా సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో తెలంగాణ ఉద్యమకారులకు, కాంగ్రెస్ సీనియర్ నేతలకు తగిన గౌరవం కల్పించాలని అన్నారు. సీమాంధ్ర నాయకులు, మీడియా చెప్పుచేతల్లో ప్రభుత్వం ఉండకూడదని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆంధ్రా పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం ఈ ప్రభుత్వం పని చేయకూడదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఆయనపై చర్యలు తీసుకుంటుందా? లేక గతంలోలానే వేచి చూసే ధోరణిలో ఉంటుందా అన్నది ఆసక్తిగా మారింది.

# కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ ఉపశమనం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమగ్ర అధ్యయనం, రెండు విడతల ట్రయల్ రన్స్ అనంతరం జీహెచ్ఎంసీ సహకారంతో క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కేబీఆర్ పరిసర కాలనీవాసులు, వాకర్స్, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ.. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ప్రణాళికల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తున్నామన్నారు. కేబీఆర్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన ఈ కీలక ప్రాజెక్టుకు నగరవాసులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



### ప్రాజెక్టు ఇలా..

మొత్తం 24 నెలల కాలపరిమితితో రూపుదిద్దుకుంటున్న ఈ హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న 6 ప్రధాన జంక్షన్లను రెండు ప్యాకేజీలుగా వర్గీకరించి అభివృద్ధి చేస్తున్నారు. అందులో ప్యాకేజీ-1 కింద (3 జంక్షన్లు) జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్, ముగ్ధ జంక్షన్లు ఏర్పాటు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుండి క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రెన్స్ వద్ద 330 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.

పంజాగుట్ట నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం కేబీఆర్ ఎంట్రెన్స్ వద్ద 900 మీటర్ల 3-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.కేబీఆర్ ఎంట్రెన్స్ నుండి పంజాగుట్ట వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం ముగ్ధ జంక్షన్ వద్ద 260 మీటర్ల 3-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.

### జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ వద్ద

రోడ్ నం. 45 జంక్షన్ నుండి కేబీఆర్ ఎంట్రెన్స్, యూసుఫ్‌గూడ వైపు వెళ్లే స్ట్రెయిట్, రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 740 మీటర్ల వై షేప్ (4/3/2 లేన్) యూని-డైరెక్షనల్ అండర్‌పాస్. కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ నుండి రోడ్ నం. 36 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 745 మీటర్ల 4-లేన్ బై-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్. యూసుఫ్‌గూడ వైపు నుండి రోడ్ నం. 45 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 770 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ సెకండ్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తున్నారు.

### ఇక ప్యాకేజీ-2 (4 జంక్షన్లు) కింద రోడ్ నంబర్ 45 జంక్షన్ వద్ద

- ఫిలింనగర్ నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 290 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.
- జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుండి రోడ్ నం. 45 వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 500 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

### ఫిలింనగర్ జంక్షన్ వద్ద

- మహారాజా అగ్రసేన్ జంక్షన్ నుండి రోడ్ నం. 45 వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 430 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.
- ఫిలింనగర్ వైపు నుండి మహారాజా అగ్రసేన్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 600 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

### మహారాజా అగ్రసేన్ జంక్షన్ వద్ద

- బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుండి ఫిలింనగర్ వైపు వెళ్లే స్ట్రెయిట్ ట్రాఫిక్ కోసం 410 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.
- ఫిలింనగర్ నుండి రోడ్ నం. 12 వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 590 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

### బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద

- కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ నుండి మహారాజా అగ్రసేన్ వైపు రైట్ టర్నింగ్ ట్రాఫిక్ కోసం 330 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ అండర్‌పాస్.
- మహారాజా అగ్రసేన్ నుండి రోడ్ నం. 10 వైపు వెళ్లే ట్రాఫిక్ కోసం 540 మీటర్ల 2-లేన్ యూని-డైరెక్షనల్ ఫస్ట్ లెవెల్ స్టీల్ ఫ్లైఓవర్.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు గుడ్ న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

ఈచివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

### ప్రభుత్వ కళాశాలలో ప్రశ్నార్థకం

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ సంస్థలతో కలిపి 3200 కళాశాలలు ఉన్నాయి. మొత్తం ప్రభుత్వ ఆధ్వర్యంలోని రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రవేశాలు బలంగా ఉండగా, ప్రైవేట్ కళాశాలల్లో సంతృప్తికరంగా ఉన్నాయి. హాస్టల్ సౌకర్యం లేని ప్రభుత్వ కళాశాలలు విద్యార్థులను ఆ కర్షించ దానికి ఇబ్బంది పడుతున్నాయి. వేసవి సెలవుల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించకపోయి ఉంటే, ప్రవేశాల సంఖ్య మరింత ప్రమాదకరంగా ఉండేది.

### ఆఫ్ లైన్ లోనూ, ఆన్ లైన్ లోను ప్రవేశం పొందవచ్చు..

2 వారాల పొడిగింపు కారణంగా ప్రవేశాలు పుంజుకుంటాయని అధికారులు ఆశాభావంతో ఉన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా కళాశాలల్లో ఆఫ్‌లైన్‌లో ప్రవేశం పొందవచ్చు లేదా తమ విద్యా వివరాలను నమోదు చేసి, తమకు నచ్చిన కళాశాల, కోర్సును ఎంచుకోవడం ద్వారా ఋఋఫ్.స్త్రఎఅవ.స్త్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షలు నిర్వహించవద్దని ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం హెచ్చరించింది. అటువంటి ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అంతా ప్రశాం త వాతావరణంలో జరిగింది.వచ్చిన అతిథులందరికీ ప్రత్యేక విందు ఏర్పాట్లు చేశారు.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ తన కుమార్తె దాంపత్య జీవితం సుఖంగా సాగాలని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.వివాహ విందు అనంతరం సీఎం అక్కడి నుండి బయలుదేరి వెళ్లగ ఆయన తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారులు పోచారం, ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

హైదరాబాద్, ఆగస్టు 16 (ప్రజాతీర్పు)

హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు చేస్తున్న ప్రభుత్వ పన్నాగాన్ని అడ్డుకోవాలన్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో భారాస పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో ఆదివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. "కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లు కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు. పేద కుటుంబాల ఆడబిడ్డల భవిష్యత్తు, ఆత్మగౌరవంతో ముడిపడిన కార్యక్రమాలు. పేదల ఇళ్లలో ఆడబిడ్డ పెళ్లి ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన కేసీఆర్.. తెలంగాణ ఏర్పడిన వెంటనే 2014 అక్టోబరు 2న ఈ పథకాలు ప్రారంభించారు. రూ.51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభించిన ఈ పథకాలను దశల వారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేరకు ఆర్థికసాయం అందింది. కొవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి ద్వారా పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచింది. అయితే ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మితో పాటు.. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి.. దానినే రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోంది. నాలుగుసార్లు హైకోర్టు గడువు ఇచ్చినా.. ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు? ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయింది? ఎన్నికల హామీ ప్రకారం తులం బంగారం కూడా డిమాండ్ చేస్తుండటంతో.. ఆ ప్రశ్నల నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తోంది" అని కేటీఆర్ ఆరోపించారు

## సోనియా క్షమాపణలు చెప్పాల్సిందే

జైపూర్, ఆగస్టు 16

ఆదివారం రాజస్థాన్‌లోని నింబహెరాలో అమిత్ షా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 21 అడుగుల ఎత్తున విగ్రహాన్ని ఆవిష్కరించారు. చిత్తోర్‌గఢ్ సహా 15 జిల్లాల్లో రూ. 5,659 కోట్ల విలువైన 944 ప్రాజెక్టులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీపై విమర్శలు సంధించారు. 80 ఏళ్ల తరువాత ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి వందేమాతరానికి దక్కాల్సిన గౌరవాన్ని పునరుద్ధరించారని హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వందేమాతరం గీతానికి గౌరవం పెరగడం సోనియాగాంధీకి, కాంగ్రెస్ నేతలకు నచ్చడం లేదని విమర్శించారు. వందేమాతరం గీతాన్ని ఆలపించినందుకు, భారతమాతకీ జై అన్నందుకు లక్షలాది మంది దేశభక్తులను ఉరితీశారని, కాల్చి చంపారని, కొట్టారని, సంవత్సరాల తరబడి జైళ్లలో బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ వందేమాతరంను మరిచిపోయిందని అమిత్ షా మండిపడ్డారు.



## కేంద్ర క్యాబినెట్‌లోకి యువత, మహిళలు?

న్యూఢిల్లీ, ఆగస్టు 16 (ప్రజాతీర్పు)

ఇప్పటికే ప లుమార్లు క్యాబినెట్ భేటీలో ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే క్యాబినెట్‌ను విస్తరిస్తారా? విస్తరిస్తే ఎవరెవరికి అవకాశాలు కల్పిస్తారు? పేర్లను ప్రకటిస్తారా? అన్నది భేటీ అనంతరం ప్రకటించే అవకాశం ఉంది. మరోవైపు 2027 ఐదు రాష్ట్రాల ఎన్నికలు, 2029 దేశవ్యాప్త ఎన్నికలు, ఇటీవల దేశంలో జరుగుతున్న జెన్ జీ పరిణామాల నేపథ్యంపై కూడా చర్చించనున్నారు. ఏది ఏమైనా ఈ సమావేశంలో క్యాబినెట్‌లో మార్పుచేర్పులకు అవకా శం ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇటీవల నిర్వహించిన పార్లమెంటరీ సమావేశాల్లోని శాసనపరమైన ఏజెండాలపై కూడా సమీక్షించనున్నారు. పరిపాలనా, ఆర్థిక చర్యలపై కూడా పలు నిర్ణయాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మరోవైపు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని గ్యాస్ నిల్వల పెంపుదలపై పలు సంస్థలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. దీనిపై కూడా క్యాబినెట్‌లో సమీక్షించనున్నారు. ఇంకోవైపు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి మోదీ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన ఆరు అంశాలపై కూడా సమీక్షించే అవకాశం ఉంది. ఇందులో కోటిమందికి ఉపాధి, మేడ్ ఇన్ ఇండియా నానో మైక్రో చిప్స్ తయారీకి కేంద్రంగా చేయడం, దీపావళికి ముందు నిత్యావసరాల ధరలను మరింత తగ్గించేందుకు పన్నులను తగ్గించడం, 2047 అభివృద్ధికి రోడ్ మ్యాప్ ( వికసిత్ భారత్ డాలర్ల ఎకానమీ దిశగా అడుగులు), దేశంలో నిర్మితమవుతున్న 10 న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మాణాలపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు కూడా సమాచారం.



## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 16.**

స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం జరిగిన కార్యక్రమంలో.. ఇంటెలిజెన్స్ లో ఉత్తమ సేవలందించినందుకు రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ , ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్య ప్రసాద్ చేతుల మీదుగా.. ఇంటిలిజెన్స్ ఏ ఎస్ ఐ వావిలాల గంగాధర్ కు ఉత్తమ ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, మిత్రులు గంగాధర్ కు అభినందనలు తెలియజేశారు.



## ఇందిరమ్మ ఇల్లు పేదల కలల స్వప్నం...

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 16**

జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన మెల్ల సౌమ్య మధు గార్లకుమరియు రాయికల్ పట్టణానికి చెందిన మద్దులపల్లి లావణ్య కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం వారి గృహప్రవేశాలకు హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ఆడపడుచులకు కట్నం గా చీరలను కానుకగా ఇచ్చిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే గారికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. వెంట.గ్రామ నాయకులు,మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు,ఎంపీటీసీలు,మండల,పట్టణ నాయకులు,సీనియర్ నాయకులు, నాయకులు, యూత్ నాయకులు ఉన్నారు..

## 5రోజుల బాబుకి రక్తదానం చేసిన చింత సుదీర్ ...

61 వ సారి విజయవాతంగా ప్లేట్లెట్స్,రక్తదానం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 16.**



జగిత్యాల మాత శిశు హాస్పిటల్ లో అబ్దుల్ నస్రీన్ కోరుట్ల కి చెందిన తను డెలివరి కి జగిత్యాల మత శిశు దవాఖానలో గురువారం రోజు పండటి బిడ్డ కి జన్మనిచ్చింది కానీ బాబుకి రక్తకాణాలు తక్కువ ఉండటం వలన అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తదాత కావాలని సామూహిక రక్తదాత చింత సుదీర్ కి తెలియజేయడటం తో వెంటనే ప్రభుత్వ రక్తనిది కి వెళ్లి తన అమూల్యమయినా ఓ పాజిటివ్ రక్తాన్ని (ఆర్డిబి)దానం చేసి బాబు తొందరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రదించారు. వెంట బాబు బంధువులు మత శిశు హాస్పిటల్ యాజమాన్యం బ్లడ్ బ్యాక్ సిబ్బంది జగిత్యాల రక్తదాతల బృందం చింత సుదీర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదానం అనంతరం చింత సుదీర్ మాట్లాడుతూ ప్రతి 18సం నిండిన యువత 65సం వరకు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడం వాళ్ళ మన ఆరోగ్యం కూడా చాలా బాగుంటుందని విన్నవించారు.

## మండి మహాల్ షాప్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగష్టు 16**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం 11వ వార్డ్ లో కుర్రే నవీన్ నూతన మండి మహల్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి షాప్ ప్రారంభించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు..మరియు స్థానిక వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి.గాలి సుమలత-శ్రీనివాస్. ఈ సందర్భంగా నూతనంగా వ్యాపారం ప్రారంభించిన కుర్రె.నవీన్ గారికి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటూ మున్సిపల్ చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు.. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శ్రీమతి. దీకొండ పద్మ-రాయలింగం, బేతి శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ తిరుమల వాసు ధరవాత్, నాయకులు పీక లక్ష్మణ్,యూనస్, తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 22 నుండి శ్రీశ్రీశ్రీ తపాల లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

- ఆహ్వాన పత్రం, వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఆలయ కమిటీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 16**



కరీంనగర్ జిల్లాతిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ (ఎల్ఎండి కాలనీ) లో వెలసిన స్వయంభూ శ్రీశ్రీశ్రీ తాపాలలక్ష్మీ నరసింహ స్వామి వారి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుండి ప్రారంభమవుతాయని, బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం దేవాలయ కమిటీ అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులతో కలిసి దేవాలయ వార్షికోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఈనెల 22 శనివారం నుండి 28 శుక్రవారం వరకు జరుగుతాయన్నారు. 22 నుండి 23 ఆదివారం వరకు అధ్యయనోత్సవాలు , 24 తేదీ సోమవారం రోజున రక్షాబంధనము, గరుడ పటాధివాసము, యజ్ఞం ప్రారంభం. 25 తేదీ రోజున మంగళవారం హోమము, 24 గంటల నిరంతర భజన కార్యక్రమం, 26 తేది బుధవారం నిత్యపూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం 12-15 గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం సామూహిక అష్టాదశ ఆరాధన కార్యక్రమం , అలాగే సాయంత్రం 6-00 గంటలకు లక్ష్మీపూజ, సామూహిక కుంకుమార్చనలు, హోమధూము, నిత్యపూర్ణాహుతి, 27 తేదీ గురువారం ఉదయం 9-00 గంటలకు శ్రీ సుదర్శన నారసింహ హోమము ,28 తేదీ శుక్రవారం రోజున ఉదయం . 9-00 గంటలకు శేషాహోమము, మహాపూర్ణాహుతి, బలిహారణం, చక్రతీర్థం, ఆరగింపు, రాత్రి 7-00 గంటలకు శ్రీ పుష్పయాగం, ధ్వజారోహణము, సప్త వర్ణములు, ఉద్వాసన బలి, గ్రామబలి, ఆరగింపు ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు .ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా చైర్మన్ ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటి ,అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ బాధ్యులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి పెండ్యాల కొండల్ రెడ్డి గూడ కమలాకర్ గాదే వెంకటపతి గొంటుకు కనకయ్య కేతిరెడ్డి నారాయణ రెడ్డి దొనపాటి రాజిరెడ్డి, ముయిగంటి రాజేందర్ కొండ్ర రాజు బొమ్మరవేని బాలకృష్ణ కన్నం సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అంబేద్కర్ సంఘం... రాష్ట్ర అధ్యక్షుడిగా వెలమకంటి దయాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక...

**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (ప్రజా తీర్పు)**

మియాపూర్ ప్రాంతంలోని ఎం ఎ నగర్ లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య నివాసం వద్ద తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నాడు లాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన మేకల చేరాలు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కమిటీ సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీని మార్చాలని ఏకగ్రీవంగా తీర్మానించి,రెండు గంటల పాటు చర్చించిన తర్వాత, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న వెలమకంటి దయాకర్ ను నూతన రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా మరో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న పారంది స్వామిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన పోతరాజు లాలయ్య ను అదే విధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసిన జన్ను నరసయ్యల ను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గా నియమించబడినది. నూతన అధ్యక్షులుగా వెలమకంటి దయాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల్ల జయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి డప్పు నగేష్, హైదరాబాద్ గ్రేటర్ అధ్యక్షులు ఘనపురం రవిందర్, గోదారి భాగ్యలక్ష్మి, ఎన్. వి దీప, సుధారాణి, సౌజన్య, వరప్రసాద్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గొర్రె థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు....

## శివశక్తులతో సూర్యాపేటలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 16**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లో శివశక్తుల సమేతంగా భక్తులు మొదట అమ్మవార్లకు పసుపు కుంకుమలతో అలంకరించి డప్పు వాయిద్యాలతో శివ శక్తులు భక్తులు పెద్ద ఎత్తున బోనం ఎత్తి భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయానికిమహిళలు అమ్మవారికి మొక్కులు తీర్చేందుకు సాంప్రదాయ డప్పు వాయిదాలతో కోలాటాలతో అమ్మవారి గుడికి చేరుకొని భక్తిశ్రద్ధలతో బోనాల మొక్కును తీర్చుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో శివశక్తులతోపాటు స్థానిక మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## చెంగిచెర్లలో కొత్త చంద్ర గౌడ్ ఇంట అంబరాన్నంటిన బోనాల జాతర సంబరాలు.

- బోనాల జాతరలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కొత్త చంద్ర గౌడ్ కుటుంబ సభ్యులు.

**బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 16 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్లలో ఆదివారం బోనాల జాతర సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి జాతర సందర్భంగా చెంగిచెర్లలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలతో మహిళలు, భక్తుల సందడి, డప్పు--సన్నాయి వాయిద్యాల నడుమ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చెంగిచెర్ల 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త చంద్ర గౌడ్ ఇంటి వద్ద ఉమ్మడి కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు. అనంతరం బోనాలను నెత్తిన ఎత్తుకుని, డప్పు సన్నాయి వాయిద్యాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్త చంద్ర గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులందరితో కలిసి ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. చెంగిచెర్లలో బోనాల జాతరను ప్రజలు ఐక్యతతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.బోనాల సందర్భంగా అమ్మవారి ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, డప్పు చప్పుళ్లు, సన్నాయి మేళాలు, భక్తుల నినాదాలతో చెంగిచెర్లలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు.



# తీగలగుట్టపల్లి ఆర్ఓబీకి మోక్షం ఎప్పుడు

- మూడేళ్లుగా సాగుతున్న నిర్మాణం, ప్రజలకు తప్పని రవాణా కష్టాలు
- యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకుల ధర్నా

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 16**



ఐదు నిమిషాల్లో చేరాల్సిన గమ్యానికి గంట సమయం, గుంతల రోడ్డుపై నిత్యం అవస్థలు, రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ కష్టాలు ఇవన్నీ తీగలగుట్టపల్లి ప్రజలకు మూడేళ్లుగా నిత్యకృత్యంగా మారాయి. ఇంతకాలంగా పెండింగ్‌లో ఉన్న తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనులను ఇకనైనా వేగవంతం చేసి ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్‌రావు సూచన మేరకు ఆదివారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఆర్ఓబీ పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసన్న గారు మాట్లాడుతూ "ప్రజల ప్రయాణానికి మార్గం వేయాల్సిన ఆర్ఓబీ మూడేళ్లుగా నిరీక్షణకు ప్రతీకగా మారింది. ఐదు నిమిషాల్లో చేరాల్సిన దూరానికి గంట సమయం పడుతుంటే సామాన్యుడి బాధ ఎవరు పట్టించుకుంటారు?" అని ప్రశ్నించారు. గుంతలమయమైన రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులు, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు నాలుగైదుగురు కూలీలతో పనులు సాగించడం వల్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందని విమర్శించారు. "ఎన్నికల ముందు శంకుస్థాపనలు చేసి హామీలు ఇవ్వడం కాదు.. ఇచ్చిన హామీని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. మరో ఎన్నిక వచ్చే వరకు ఆర్ఓబీ కోసం ప్రజలు ఎదురుచూడాల్సిందేనా?" అంటూ ఎంపీ బండి సంజయ్‌పై విమర్శలు గుప్పించారు. ఆర్ఓబీ నిర్మాణంతో తీగలగుట్టపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, నగరంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు సులభతరం అవుతాయని అన్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలు సమన్వయంతో పనిచేసి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య, కార్పొరేటర్ బానోతు భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు కాసేట్టి శ్రీనివాస్, 3వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షుడు కొలగాని అనిల్ మనోహర్ రాము మహిళా నాయకురాళ్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భర్త ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో భార్య ధర్నా





- వేములవాడ సాయి నగర్‌లో కలకలం
- దివ్యాంగ కొడుకుని వదిలేస్తేనే ఇంట్లోకి రానిస్తానంటూ భర్త వేధింపులు.. బాధితురాలి ఆవేదన
- నాలుగేళ్ల పసిపాపతో రోడ్డున పడ్డ బాధితురాలు.. భర్త ఇంటి ఎదుట నిరసన
- కల్వకోట వాసి అరుణ (వైష్ణవి) ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన వేములవాడ పట్టణ పోలీసులు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు ) ఆగస్టు 16**

వేములవాడ పట్టణంలోని 12వ వార్డు సాయి నగర్‌లో కట్టుకున్న భర్త ఇంటి ముందే ఓ మహిళ పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన తోపారపు



అరుణ (వైష్ణవి) (36), రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తోకల రాము (37)లకు ఏడాదిన్నర క్రితం కుటుంబ సభ్యుల సమక్షంలో వేములవాడలోని ఓ ఆలయంలో వివాహం జరిగింది. ప్రస్తుతం రాము పట్టణంలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వీరికి ప్రస్తుతం నాలుగు నెలల పసిపాప ఉంది. అయితే, తాను గర్భంతో ఉన్నప్పటి నుంచి భర్త ప్రవర్తనలో మార్పు వచ్చిందని, తమను ఇంటికి రానివ్వకుండా వేధిస్తున్నాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ?ఈ దంపతులిద్దరికీ ఇది ద్వితీయ వివాహం. అరుణ కు మొదటి వివాహం ద్వారా 15 ఏళ్ల దివ్యాంగ కుమారుడు ఉండగా, రాముకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మొదటి భార్యతో విభేదాల కారణంగా దూరంగా ఉంటున్న సమయంలో అరుణ ను పెళ్లి చేసుకున్న రాము, వేములవాడలో కాపురం పెట్టాడు. ఇటీవల మొదటి భార్యను తిరిగి తెచ్చుకున్న రాము, వైష్ణవిని, ఆమె పసిపాపను పట్టించుకోవడం మానేశాడు. మొదటి వివాహం ద్వారా ఉన్న దివ్యాంగ కుమారుడిని వదిలేసి వస్తేనే ఇంట్లోకి రానిస్తానని రాము షరతు విధించాడని బాధితురాలు వాపోయింది. పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు నిర్వహించినా ఫలితం లేకపోవడంతో, ఆదివారం ఉదయం భర్త ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగింది.

?బాధితురాలు నిరసన తెలుపుతుండగా, ఆమె చేతిలోని పురుగుల మందును రాము కొంత తాగేసి అక్కడ హంగామా సృష్టించాడు. అనంతరం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తన భార్యే బలవంతంగా మందు తాగించిందని పోలీసులకు చెప్పాడు. పోలీసులు రామును చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. భర్త వేధింపులపై బాధితురాలు అరుణ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ములుగు జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

- గ్రామీణ రహదారుల నిర్మాణానికి పైలాన్ ఆవిష్కరణ – నూతన కలెక్టరేట్ ప్రారంభం

**ములుగు, ఆగస్టు 16 (ప్రజాతిర్పు ప్రతినిధి వెంకన్న)**

ములుగు: ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న భారీ గ్రామీణ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన పైలాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పనులకు సూచికగా ములుగు జిల్లా గట్టమ్మ వద్ద భారీ పైలాన్‌ను ఏర్పాటు చేశారు. ఈ రహదారుల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్య, వైద్యం వంటి సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయి. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని (కలెక్టరేట్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఆధునిక వసతులతో నిర్మించిన ఈ నూతన కలెక్టరేట్ ద్వారా జిల్లా పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా స్థానిక మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి, గిరిజన ప్రాంతాల సంక్షేమం, మేడారం అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ కార్యక్రమాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, రామచంద్ర నాయక్, అలాగే ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేడారం వనదేవతల దర్శనం నుంచి గ్రామీణ రహదారుల అభివృద్ధి, నూతన కలెక్టరేట్ ప్రారంభం వరకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ములుగు జిల్లా అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా సాగింది.



## సైకిల్‌పై పర్యటిస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన మున్సిపల్ కమిషనర్

**సిద్దిపేట ఆగస్టు 16 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట పట్టణ పారిశుద్ధ్యంపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం సైకిల్‌పై పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. పొన్నాల చౌరస్తా నుంచి బీజీఆర్ చౌరస్తా, కోమటి చెరువు, రూరల్ పోలీస్ స్టేషన్ , నాగదేవత గుడి, ఎల్లమ్మ గుడి,వేములవాడ కమాన్,నర్సాపూర్ చౌరస్తా, మాడ్రన్ బస్టాండ్, రంగధాంపల్లి చౌరస్తా మీదుగా పొన్నాల వరకు రింగ్ రోడ్డు వెంట ఆయన సైకిల్ తొక్కుతు పర్యటించారు. ఈ సందర్భంగా రింగ్ రోడ్డు ఇరువైపులా బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించారు. వెంటనే పారిశుద్ధ్య కార్మికులతో ఆయా ప్రాంతాల్లో చెత్తను తొలగింపజేసి పరిసరాలను పరిశుభ్రం చేపించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, చౌరస్తాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ మల్లికార్జున్ కోరారు.

## విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 16 (ప్రజా తీర్పు)**



ఓదెల-2 అంగన్వాడీ కేంద్రం టీచర్ జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో అలసత్వం ఆరోపణలపై సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సూపర్‌వైజర్ నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవల్లో నిర్లక్ష్యం వహించడంతోపాటు ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. కేంద్ర సేవలకు అంతరాయం కలగకుండా అందుబాటులో ఉన్న మరో అంగన్వాడీ టీచర్‌కు బాధ్యతలు అప్పగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులతో రాణిస్తున్న మైనారిటీ బాలికల కళాశాల

- 100 శాతం ఫలితాలు.. ఉత్తమ ప్రిన్సిపాల్‌గా బీపాషకు ప్రతిభా పురస్కారం
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా పురస్కారం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 16**



భద్రాదికొత్తగూడెం :పాల్వంచ:విద్యార్థినుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వరుసగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ పాల్వంచలోని టీజీఎంఆర్‌జేసీ కొత్తగూడెం బాలికల కళాశాల--1 విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. వరుసగా 100 శాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్ర స్థాయిలో ర్యాంకర్లు సాధిస్తూ సత్తా చాటుతోంది. 2022లో అవుట్‌సోర్సింగ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.కె.బీపాషా ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరుస్తున్నారు. 2023లో ఎండి. హీనా కౌసర్ 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ పొందారు. 2024లో ఎ.శ్వేత 464/470 మార్కులతో, 2025లో ఎం.డి. అఫియా 466/470, టి. శ్వేత 464/470, ఎస్.కె. అంజుమ్ కౌసర్ 463/470 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. అదే ఏడాది ఎస్.కె. రంజాన్ బీ 440 మార్కులకు గాను 438 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించగా, 2026లోఎస్.కె. ఫరాహానా సుల్తానా 430/440 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారు. విద్యార్థినులకు ప్రత్యేక బోధన, నిరంతర మూల్యాంకనం, పోటీ పరీక్షలకు సన్నద్ధత, కెరీర్ మార్గదర్శకత్వంపై కళాశాల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. దీంతో పలువురు విద్యార్థినులు ఇంజనీరింగ్, వైద్యంతో పాటు వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నారు. కళాశాల విద్యా ప్రగతి, విద్యార్థినుల విజయాలు, సంస్థ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తిస్తూ ప్రిన్సిపాల్ ఎస్.కె. బీపాషాకు “ఉత్తమ ప్రిన్సిపాల్” ప్రతిభా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ విజయాలు తన వ్యక్తిగత కృషి మాత్రమే కాదని, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రుల సమష్టి కృషి ఫలితమని బీపాషా తెలిపారు. “ఈ విజయం టీజీఎంఆర్‌జేసీ కొత్తగూడెం గర్ల్స్--1 సంస్థ మొత్తానికే చెందుతుంది” అని ఆమె పేర్కొన్నారు.



## బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో మున్సిపల్ అధికారులు బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించాలి

- 34 వార్డు లలో దోమల ఫాగింగ్ చేపించాలి
- ప్రజలను రోగాల బారి నుండి మున్సిపల్ అధికారులు కాపాడాలి
- ఎం సిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 16**

ఈరోజు ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న క్రమంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న 34 వార్డులలో బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్, దోమలు రాకుండా 34 వార్డులలో దోమల ఫాగింగ్ చేపించాలని దోమల మందు ఫాగింగ్ కొట్టకపోవడం వల్ల బెల్లంపల్లిలో ఉన్న ప్రజలు దోమల బారిన పడి రోగాలు పడే అవకాశం ఉన్నందున వెంటనే దోమల మందు ఫాగింగ్ చేయాలని అదేవిధంగా మోరీలు తీపించాలని బెల్లంపల్లి పట్టణంలో తినుబండారాల బండ్లు ఎక్కడపడితే అక్కడ వెలిశాయని,తినుబండారాల బండ్ల మీద ఎలాంటి దోమతెరలు లేకుండా ఇష్టం వచ్చినట్లు,అమ్ముతున్నారని తినుబండారాలను అమ్మే బండ్లను పరిశీలించి తినుబండారాలను అమ్మే వారిపై చర్య తీసుకోవాలని బెల్లంపల్లి పట్టణంలోనీ మున్సిపాలిటీలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం అనేది చాలా వింతగా ఉందని ఫుడ్ ఇన్స్పెక్టర్ లేక ఇష్టానుసారంగా కల్తీ నూనెలతో,తినుబండారాలను తయారు చేస్తున్నారని దానివలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని బెల్లంపల్లి ప్రజలను దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లిలోని 34 వార్డులలో బ్లీచింగ్ క్లోరినేషన్, దోమల ఫాగింగ్ చేపిస్తూ, అదేవిధంగా, బండ్ల పై కల్తీ పదార్థాలతో తినుబండారాలు తయారు చేస్తున్న వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## మాలలపై కక్షపూరిత చర్యలు మానుకోవాలి

**బిచ్కుంద, ఆగస్టు 16( ప్రజా తీర్పు)**



జుక్కల్ ఏమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో, ఆయనను అడ్డుకుంటారనే కారణంతో తనను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని జాతీయ మాలల ఐక్య వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గైని ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. వివాహ వేడుకను అడ్డుకోవాలనే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని, అలాంటి ఆలోచన కూడా తాము చేయబోమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మాలలపై ప్రభుత్వం ఇలాంటి కక్షపూరిత చర్యలకు పాల్పడటం సరికాదని, ముందస్తు అరెస్టులు, నిర్బంధాలు వంటి చర్యలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని ఆయన హితవు పలికారు. మాలల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.



## ఘనంగా చెంగిచెర్లలో అంబరాన్నంటిన బోనాల సంబరాలు.

- అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు.

**బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 16. ( ప్రజాతీర్పు )**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్లలో ఆదివారం బోనాల జాతర సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి జాతర సందర్భంగా చెంగిచెర్లలో భక్తుల సందడి నెలకొంది. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా, డప్పు సన్నాయి మేళాలతో నిర్వహించిన ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.బోనాల సందర్భంగా చెంగిచెర్లలోని అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల నినాదాలు, డప్పు చప్పుళ్లు, సన్నాయి మేళాలతో చెంగిచెర్లలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 16**



మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి ప్రతి సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయి రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, విద్య, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖ, ఫారెస్ట్, అంగన్వాడీ తదితర శాఖల అధికారులు విధిగా హాజరవుతారని, కావున ఆయా మండలలాకు చెందిన గ్రామ ప్రజలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు తమ యొక్క సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



# సీఎం రేవంత్‌రెడ్డికి శాలువాతో ఘన సన్మానం

**నిజాంసాగర్, ఆగష్టు 16(ప్రజా తీర్పు )**

తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ముఖ్యమంత్రికి సంప్రదాయబద్ధంగా శాలువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# నేటి నుండి మండల స్థాయి ప్రజావాణి

**రామడుగు, ఆగస్టు 16 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని రామడుగు మండలంలో నేటి నుండి నిర్వహించనున్నారు. ఈ మేరకు రామడుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రామడుగు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ప్రతి సోమవారం ఇదే సమయానికి ప్రజావాణి నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. మండల స్థాయి ప్రజావాణికి ఎంపీడీవో, తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, పశు వైద్యాధికారి, మత్స్యశాఖ అధికారి, మండల విద్యాధికారి, వైద్యాధికారి, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సిడిపిఓ), ఐసీడీఎస్ సూపర్‌వైజర్, మండల సాంఘిక సంక్షేమ అధికారి, డీఆర్‌డీఏ, పంచాయతీ రాజ్, డిప్యూటీ సర్వేయర్, డీఎస్‌ఓ, ప్రొక్యూర్‌మెంట్ అధికారులు తదితర శాఖల అధికారులు హాజరుకానున్నారు. అలాగే సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మున్సిపల్, నీటి పారుదల, విద్యుత్, మిషన్ భగీరథ, నీటి సరఫరా, రోడ్లు భవనాలు, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజావాణిలో అందుబాటులో ఉంటారు. ఏపీవో (వి బి జి రామ్ జి), ఏపీఎం (సెర్ప్) తదితర అధికారులు కూడా కార్యక్రమానికి హాజరుకానున్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలతో ప్రజావాణికి హాజరై అధికారులకు సమర్పించాలని అధికారులు సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని సంబంధిత శాఖకు పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



# జమ్మికుంటలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

- 230 గ్రాముల గంజాయి స్వాధీనం
- జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్.

**జమ్మికుంట ఆగస్టు 16 ప్రజాతీర్పు**

పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయించేందుకు యత్నించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.11,400 విలువైన 230 గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన నాగిరెడ్డి హరిప్రసాద్ (హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని ఓ ఓయో రూమ్‌లో రిసెప్షనిస్ట్), దుర్గం కార్తిక్ (ప్రస్తుతం హైదరాబాద్ ఆదిబట్ల నివాసి) అనే ఇద్దరు యువకులు గంజాయి అలవాటుకు బానిసలయ్యారు.సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ నెల 15న మహారాష్ట్రలోని నాగపూర్ వెళ్లారు. అక్కడ ఒక వ్యక్తి వద్ద 230 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి, రైలులో మందమర్రికి తెచ్చి ఆదివారం (16.08.2026) ఆ గంజాయిని విక్రయించేందుకు జమ్మికుంటలోని ఎఫ్‌సీఐ గోడౌన్ పరిసర ప్రాంతానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకోగా, నిందితులు పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి, ఫోన్లు లభ్యమయ్యాయి. యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జమ్మికుంట పోలీసులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో గాని పరిసర ప్రాంతాల్లో గంజాయి రవాణా, విక్రయం కు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**మంథని, ఆగష్టు-16 (ప్రజాతీర్పు)**



పొట్టకూటి కోసం కూలి పని చేసుకునే తనపై అకారణంగా దాడి చేసిన మంథని కౌన్సిలర్ రాజేందర్ పై చర్యలు తీసుకోవాలని అనుసూరి సతీష్ అనే వ్యక్తి మంథని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయ్యగారు చెరువు శివారులోని పొలం వద్ద పనిచేస్తుండగా పెంటరి రాజేందర్ అనే వ్యక్తి వచ్చి తనను దుర్భాషలాడుతూ, కొట్టినాడని ఈ పొలం వద్ద నీకేం పని రా అని, నేను కౌన్సిలర్ ను నేనేం చెప్పినా నడుస్తుంది అని బెదిరించాడని తెలుపుతూ, తన వల్ల తనకు ప్రాణహాని ఉందని దీనిపై మంథని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు, మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవం రోజు మున్సిపల్ కార్మికుల కు సెలవు లేదా!

- బోడుప్పల్లో 391వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- అసైన్డ్ భూముల యాజమాన్య హక్కు డిక్లరేషన్ కోసం ధర్నా కరపత్రం విడుదల.
- తెలంగాణ భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 31న ఇంద్ర పార్క్ వద్ద ధర్నా.

**బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 16 ( ప్రజాతీర్పు )**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 391వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ భూ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కు డిక్లరేషన్ కోసం ఆగస్టు 31 సోమవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ 80 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజు మున్సిపల్ కార్మికులకు సెలవు ఇవ్వకుండా అధికారులు వారితో పని చేయిస్తున్నారని, అందరితో సమానంగా ఆగస్టు 15 జనవరి 26న స్వచ్ఛ సెలవు దినంగా ప్రకటించాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశాడు. అదేవిధంగా దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ హయాంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు భూములు కేటాయించిందని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసైన్డ్ భూముల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని నత్తి మైసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గరుగుల యాకయ్య, రాపోలు వెంకటేష్, రఘురూపుల మల్లేష్, రాజేష్ , పవన్, వి రామకృష్ణ, చిల్ల అంజయ్య, జె శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కోరపల్లిలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 16 ప్రజాతీర్పు**

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ ముందస్తు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ మాట్లాడుతూ... నిరంకుశ పాలకులపై పోరాడి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తాటిచెట్టు పైనుంచి పడి మృతిచెందిన గీత కార్మికుల కుటుంబాలకు ఐదేళ్లుగా నిలిచిపోయిన ?5 లక్షల ఎక్స్‌గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తీజ్ పండుగలో పాల్గొన్న కోరం సురేందర్ - ఉమా దంపతులు.

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 16**



టేకులపల్లి: మండలం కొత్తతండా (జి) గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించిన బంజారాల సాంప్రదాయ తీజ్ పండుగ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ - ఉమా దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీజ్ పండుగ ప్రత్యేకతను, బంజారా సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని కొనియాడుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, యువత, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సమాజం యొక్క ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పగా, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తీజ్ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తారా చంద్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జుజ్జుర్ తండా గ్రామం లో అంగరంగ వైభవంగా ఘనంగా తీజ్ పండుగ...

- నృత్యాలతో అలరించిన యువతీ,యువకులు...

**కురవి ఆగస్టు 16(ప్రజా తీర్పు విలేఖరి)**



కురవి మండలంలోని జుజ్జురు తండా గ్రామంలో గ్రామ పెద్దలు,యువతీ, యువకులు,యూత్ నాయకులు తీజ్ పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.తీజ్ పండుగ ను ప్రతి సంవత్సరం వివాహం కానీ యువతులు గోధుమ బుట్టలో గోధుమలను తడిపి ప్రతి రోజు నీరు పోసి నారుగా వచ్చిన తర్వాత ఆ గోధుమ బుట్టలను తీస్తారు.పశు, పక్ష్యాదులకు,ఇంటిల్లిపాదికీ ఎలాంటి రోగాలు రాకుండా,చల్లగా చూడాలని వారి సాంప్రదాయ పద్దతులో పండుగ ను జరుపుకొంటారు.అనంతరం అందరు కలిసి యువతులు చేసిన నృత్యాలతో,ఆట పాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన పేరుతో అరెస్టులా..

- టీఆర్ పి జుక్కల్ ఇన్చార్జి జాదవ్ ఈశ్వర్ ఆగ్రహం

**బిచ్కుంద, ఆగస్టు 16( ప్రజా తీర్పు):**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణం కందర్ పల్లి డీబీఎల్ ప్రాంగణంలో జరుగుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహానికి సీఎం రేవంత్రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో టీఆర్ పి జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి జాదవ్ ఈశ్వర ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆదివారం ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. "సీఎం పర్యటన ఉందనే కారణంతో నన్ను అరెస్ట్ చేయడం ఇదేం సంస్కృతి?" అని ప్రశ్నించారు. తాను ఎలాంటి శాంతిభద్రతల సమస్యకు కారణం కాకపోయినా ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ప్రశ్నించే గొంతులను అరెస్ట్ చేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి హక్కులను గౌరవించాలన్నారు.

# ఎల్పీజీ ఉత్పత్తి పెంచండి.. చమురు కంపెనీలకు టార్గెట్ విధించిన కేంద్రం



ఇరాన్ యుద్ధం కారణంగా దేశంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిన సంగతి తెలిసిందే. గృహ, ఎల్పీజీ వాణిజ్య సిలిండర్లు లభించడం కష్టమైపోయింది. బ్లాక్ మార్కెట్‌లో డబుల్, ట్రిపుల్ రేట్లు పెట్టి కొనాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు దేశంలోని చమురు ఉత్పత్తి, రిఫైనరీ సంస్థలకు ఈ నెల 13న కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎల్పీజీ ఉత్పత్తి పెంచాలని ఆదేశించింది. రోజుకు 63,810 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాలని దేశంలోని 21 రిఫైనరీలను ఆదేశించింది. ఈ టార్గెట్ చాలా పెద్దది. గత మార్చితో ముగిసిన 2026 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎల్పీజీ ఉత్పత్తికి ఇది రెట్టింపుకంటే ఎక్కువ. అలాగే, ప్రస్తుతం దేశంలో ఒక రోజు వినియోగమవుతున్న గ్యాస్‌లో 70 శాతం. అయితే, ఇది ఇప్పటికిప్పుడే సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ప్రస్తుతం విదేశాల నుంచి చమురు సరఫరా తగినంతగా లేకపోవడే ఇందుకు కారణం. కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధి మూసి ఉండటంతో గల్ఫ్ దేశాల నుంచి వచ్చే ముడి చమురు భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో తగినంత చమురు దిగుమతి జరిగితే, రిఫైనరీ కంపెనీలు ఈ టార్గెట్‌ను అందుకుంటాయి. దేశంలో ఉన్న రిఫైనరీ కంపెనీలలో 18 రిఫైనరీలు ప్రభుత్వం రంగ సంస్థలే. వీటికి రోజుకు 31,470 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయాల్సిందిగా కేంద్రం లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రైవేటు రిఫైనరీలలో అత్యధికంగా ఎల్పీజీ ఉత్పత్తి చేసే సామర్థ్యం రిలయన్స్ సంస్థకు ఉంది. ఈ సంస్థ రోజుకు 18,000 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలదు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిఫైనరీలో ఏడాదికి 33 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయగలదు. ఆ తర్వాత కోచిలోని బీపీసీఎల్ సంస్థ 4,800 టన్నులు, రష్యాకు చెందిన నయారా ఎనర్జీ సంస్థ 4,480 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. ఈ మూడు కంపెనీలు కలిపి 27,280 టన్నుల ఎల్పీజీ ఉత్పత్తి చేయగలవు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో 33.2 మిలియన్ టన్నుల ఎల్పీజీ వినియోగమైంది. అంటే, రోజుకు సగటున 91,000 టన్నులు. వీటిలో 13.1 మిలియన్ టన్నుల ఎల్పీజీ దేశీయంగా ఉత్పత్తి అయితే, మిగిలిన 21.3 మిలియన్ టన్నుల ఎల్పీజీని విదేశాల నుంచి దిగుమతి చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి దేశంలో చమురు ఉత్పత్తి, వినియోగంపై సమీక్ష జరుపుతుంది. దీనికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది.

# డ్రోన్ సేవలతో రైతులకు మరింత ప్రయోజనం

- జిల్లా డ్రోన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్ ఏకగ్రీవ ఎన్నిక
- ఎకరాకు రూ.400కే పంట మందుల పిచికారీ



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 16,(ప్రజా తీర్పు):**

వ్యవసాయ రంగంలో డ్రోన్ సాంకేతికతను రైతులకు మరింత చేరువ చేసి, తక్కువ ఖర్చుతో సేవలు అందించేందుకు కృషి చేస్తామని డ్రోన్ జిల్లా యూనియన్ నూతన అధ్యక్షుడు అగ్గి శ్రవణ్ తెలిపారు. జిల్లా డ్రోన్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గి శ్రవణ్, ఉపాధ్యక్షుడిగా సబ్బని సందీప్, క్యాషియర్‌గా చుంచు ప్రేమ్‌కుమార్ ఎన్నికయ్యారు. కో-ఆర్డినేటర్లుగా చుంచు పెద్దిరాజ్, శ్రవణ్‌కుమార్, అగోలాపు వేణు, పొన్నం హరీష్, గట్టు ప్రశాంత్, దికొండ కమురయ్య, మల్లెతుల సంతోష్, మారేటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం అగ్గి శ్రవణ్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా మారుతోందన్నారు. డ్రోన్ల ద్వారా పంటలకు మందులు పిచికారీ చేయడంతోపాటు పంటల పరిస్థితిని సులభంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. దీనివల్ల సమయం, కూలీల ఖర్చు తగ్గడంతోపాటు పంటల సంరక్షణ మెరుగుపడే అవకాశం ఉందన్నారు.

### ఎకరాకు రూ.400కే పిచికారీ

రైతులకు డ్రోన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఎకరాకు రూ.400కే పంట మందుల పిచికారీ సేవలు అందించాలని యూనియన్ సమావేశంలో తీర్మానించినట్లు అగ్గి శ్రవణ్ తెలిపారు. యూనియన్ సభ్యులు నిర్ణయించిన ధరలకే సేవలు అందించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయంతోపాటు రహదారులు, ఇతర మౌలిక వసతుల పర్యవేక్షణలోనూ డ్రోన్ టెక్నాలజీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డ్రోన్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సభ్యులంతా ఐక్యంగా ఉండి యూనియన్‌ను బలోపేతం చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ జిల్లా యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ అమర జ్యోతి, తెలంగాణ తల్లి రూపశిల్పి అయిన రమణారెడ్డి

**సిద్దిపేట ఆగస్టు 16 (ప్రజాతీర్పు)**

తెలంగాణ అమరవీరుల త్యాగానికి చిహ్నంగా రూపొందించిన అమర జ్యోతి రూపశిల్పి రమణారెడ్డి జీవిత చరిత్రపై రాసిన పుస్తక ఆవిష్కరణ సిద్దిపేటలోనే నిర్వహించ తలపెట్టామని రమణారెడ్డి మిత్రమండలి సభ్యులు రమణారెడ్డి, జనార్దన్ రెడ్డి లు తెలిపారు. ఈనెల 22న సిద్దిపేట విపంచి కళా నిలయంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరుపుతామన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో పుస్తకావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్ను రమణారెడ్డి మిత్రబృందం సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ అమర జ్యోతి, తెలంగాణ తల్లి రూపశిల్పి అయిన రమణారెడ్డి సిద్దిపేట ప్రాంతంలోనే చదువుకున్నాడని గుర్తు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేటకు పేరు తీసుకువచ్చిన రమణారెడ్డి జీవిత చరిత్రను సీనియర్ జర్నలిస్టు పున్నా కృష్ణమూర్తి పుస్తక రూపంలో రాశారని..... ఈ పుస్తకావిష్కరణ ఈనెల 22 శనివారం రోజున సాయంత్రం మూడు గంటలకు సిద్దిపేట విపంచి కళానిలయంలో జరుగుతుందన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జి చిన్నారెడ్డి, మంగారి రాజేందర్ జింబో లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, తెలంగాణ వాదులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో రమణారెడ్డి మిత్ర బృందం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాందాస్ గౌడ్, గుడాల నరేష్, వెంకటేశం, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా గుజ్జుల రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు

- భారీ బైక్ ర్యాలీ.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 16,(ప్రజా తీర్పు)**

బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి 67వ జన్మదిన వేడుకలను పెద్దపల్లి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా గుజ్జుల రామకృష్ణ రెడ్డి అభిమానులు, బీజేపీ కార్యకర్తలు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన నివాసం నుంచి ప్రారంభమైన ర్యాలీ పెద్దపల్లి బస్టాండ్ మీదుగా జెండా చౌరస్తా వరకు సాగింది. అనంతరం జెండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి గుజ్జుల రామకృష్ణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం గుజ్జుల రామకృష్ణ రెడ్డి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు, ప్రజల పట్ల బాధ్యత, కార్యకర్తల పట్ల ఆప్యాయత ఆయన ప్రత్యేకతలని తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గుజ్జుల రామకృష్ణ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దీనబంధు కాలనీలో ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాలు

**కూకట్‌పల్లి, ఆగస్ట్ 16(ప్రజాతీర్పు):**

దీనబంధు కాలనీలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రీ పోచమ్మ మైసమ్మ అమ్మవార్ల ప్రత్యేక బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అమ్మవార్లకు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ప్రముఖ వ్యాపారవేత్త సుద్ధపల్లి సుధాకర్ ఆలయాన్ని సందర్శించి శ్రీ పోచమ్మ మైసమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీనబంధు కాలనీ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సుద్ధపల్లి సుధాకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, దీనబంధు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిరుల నాగమ్మ వరాల నాగదేవత అమ్మవారి నాల్గవ వార్షికోత్సవం

**సిద్దిపేట ఆగస్టు 16 (ప్రజాతీర్పు)**



సిద్దిపేట పట్టణం రంగధాంపల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ సిరుల నాగమ్మ వరాల నాగదేవత అమ్మవారి దేవాలయంలో నాల్గవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రావణ మాసం సోమవారం, నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. నాగుల పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం ద్వారా కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భక్తులు కోరుకుంటారు. నాల్గవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు. భక్తులందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# మార్గదర్శి విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంథని, ఆగస్టు-16 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో 2000--2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. పాత మిత్రులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకోవడం ప్రత్యేక అనుభూతిని కలిగించిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటు తమ ప్రస్తుత స్థితిగతులను, ఉద్యోగ, వ్యాపార, కుటుంబ విషయాలను పంచుకున్నారు. భవిష్యత్తులోను ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వేంకట్యా తండాలో ఘనంగా బోనాల పండుగ

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 16**

టేకులపల్లి, ఆగస్టు 16: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆషాఢ మాసంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించే బోనాల పండుగలో భాగంగా టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వేంకట్యా తండాలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తండాలోని మహిళలు కొత్త కుండల్లో సంప్రదాయబద్ధంగా వంటకాలు తయారు చేసి, బోనం అలంకరించి గ్రామదేవత అమ్మవారికి ప్రత్యేక నైవేద్యంగా సమర్పించారు. ఊరు, వాడ, దప్పు చప్పుళ్లతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పూనకాలు ప్రదర్శిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు, వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరినీ సుఖసంతోషాలతో కాపాడాలని అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బేతంపూడి సర్పంచ్ ఊకె సునీత వీరభద్రం గారు మరియు తండా నాయకులు అంగోతు లక్ పతి, లచ్చిరాం , భూక్యా బిచ్చు, బాలాజీ , శ్రీను ,నందు , హుస్సేన్ , భద్రూ ,నరు , పవన్, బీల తది తరులు తదితరులు పాల్గొన్నారు. తండా ప్రజలంతా ఐక్యంగా పాల్గొని సంప్రదాయ సంస్కృతిని చాటుతూ బోనాల పండుగను మహోత్సాహంగా జరుపుకున్నారు.

# రైల్వే బడ్జెట్‌లో 44% నిధులు నిరుపయోగం



రైల్వేశాఖ ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్యంపై భారత కంప్ట్రోలర్ ఆండ్ ఆడిటర్ జనరల్(కాగ్) చేపట్టిన ఆడిట్‌లో పలు లోపాలు బహిర్గమయ్యాయి. మొత్తం 512 స్టేషన్లలో కాగ్ తనిఖీలు చేయగా, 89 శాతానికిపైగా స్టేషన్లలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, వాటర్ కూలర్లు, సూచిక బోర్డులు సహా, పలు కనీస సౌకర్యాలలో లోపాలు ఉన్నట్లు తేలింది. నిధుల కొరత లేనప్పటికీ 2019-20 నుంచి 2023-24 వరకు బడ్జెట్ గ్రాంట్ల వినియోగం 36 శాతం నుంచి 44 శాతం మధ్య నిలిచిపోయిందని, ఇది ఆర్థికపరమైన పరిమితుల కంటే ప్రణాళిక, అమలులో లోపాలను నొక్కి చెబుతున్నదని నివేదిక పేర్కొంది. ఈ నివేదికను గతవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఆడిట్ చేసిన 512 స్టేషన్లలో 458 స్టేషన్లలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కనీస అవసరమైన సౌకర్యాలు లోపించినట్టు నివేదిక వెల్లడించింది. నిధుల కొరత లేనప్పటికీ ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు కేటాయించిన బడ్జెట్ గ్రాంట్ల వినియోగం నిరంతరం తక్కువగా ఉందని నివేదిక పేర్కొంది.

# 29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోకల శ్రీనివాస్ ఏకగ్రీవం



**నర్సంపేట టౌన్ ఆగస్టు 16 ప్రజా తీర్పు**

యూత్అధ్యక్షులుగా: జీజుల కార్తీక్,
మహిళా అధ్యక్షురాలుగా: మోడెం మౌనిక
మైనార్టీఅధ్యక్షులుగా: ఎండి అఖిల్ పాషాలిలు ఏకగ్రీవం

నర్సంపేట మున్సిపాలిటీ 29వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.

డివిజన్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణకు వార్డు కౌన్సిలర్ వేముల సంధ్యా సాంబయ్య గౌడ్ అధ్యక్షత వహించగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ ఎన్నికలు నిర్వహించారు.

29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు:
తోకల శ్రీనివాస్,లి లిఉపాధ్యక్షులు: వేముల బిక్షపతి,
ప్రధాన కార్యదర్శి:లి లిదొమ్మటి కుమారస్వామి గౌడ్
కార్యదర్శి: గురిజాల మురళీధర్ రెడ్డి
గౌరవ సలహాదారులు:1)గొట్టేముక్కుల ప్రభాకర్ 2)జీజుల యాదగిరి, 3)ఎండి సాధికొద్దీన్,లి లి4)మద్దెల సాంబయ్య గౌడ్, 5) కుంకీస మల్లేశం గౌడ్,
కార్యవర్గ సభ్యులు: 1) ఎండి సాజిద్ 2) దేవులపల్లి చిన్న 3) పాలడుగుల సంతోష్ 4) తాడబోయిన స్వామి

యూత్ కమిటీ
అధ్యక్షులు: జీజుల కార్తీక్
ఉపాధ్యక్షులు: దేశి సందీప్ ప్రధాన కార్యదర్శి: ఎండి జాహెద్ పాషా కార్యదర్శి: రాసమల్ల నాగేంద్రబాబు కార్యవర్గ సభ్యులు వేముల మణిదీప్ గౌడ్ కూరంగట్ల రాకేష్

మహిళా కమిటీ
అధ్యక్షురాలు: మోడెం మౌనిక ఉపాధ్యక్షురాలు: మద్దెల రమాదేవి ప్రధాన కార్యదర్శి: వేముల సుజాత
గౌరవ సలహాదారులు 1)తోకల భారతి 2) వేముల లత 3) కామగోని శాంత

మైనార్టీ కమిటీ
అధ్యక్షులు: ఎండి అఖిల్ పాషా ఉపాధ్యక్షులు: ఎండి మహబూబ్ పాషా ప్రధాన కార్యదర్శి: ఎండి గౌస్ పాషా
కార్యదర్శి: ఎండి అంజద్ పాషా కార్యవర్గ సభ్యులు 1) ఎండి అలీ 2) ఎండి రషీద్ పాషా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెం రతన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎండి నిజాం, కొయ్యడి కిరణ్ గౌడ్, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.

# హైనా దాడి లేగ దూడ మృతి..

**హుస్నాబాద్ ఆగస్టు 16 రవీందర్ ప్రజా తీర్పు**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల రాజయ్యకు చెందిన లేగ దూడ శనివారం హైనా దాడిలో మృతి చెందింది. రాజయ్య రోజు లాగే తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళి చూడగా పశువుల పాకలో లేగ దూడ చనిపోయి ఉండడం గమనించి అటవీ శాఖ అధికారులకు తెలిపారు. లేగ దూడ చనిపోవడంతో ఆర్థికంగా నష్టపోయానని రైతు విలపించాడు. ప్రభుత్వం చనిపోయిన లేగదూడకు నష్టపరిహారం అందించాలని రైతు కోరాడు.



## బంగారం రూ.3 లక్షలు.. వెండి రూ.6 లక్షలు దాటుతుందా..? మరో సంచలన ప్రకటన..!

రాబర్ట్ కియోసాకి బంగారం, వెండి ధరలు బలంగా పెరుగుతాయని అంచనా వేశారు. కానీ ఈ నెలలో పెట్టుబడిదారులు వెండిలో పెట్టుబడి పెట్టాలని కూడా ఆయన సలహా ఇచ్చారు. శ లో పంచుకున్న ఒక పోస్ట్‌లో ఆగస్టు 2026.. 'రిచ్ డాడ్, పూర్ డాడ్' అనే ప్రసిద్ధ పుస్తక రచయిత, పెట్టుబడిదారుడైన రాబర్ట్ కియోసాకి బంగారం, వెండికి సంబంధించి మరోసారి ఒక సంచలన ప్రకటన చేశారు. సమీప భవిష్యత్తులో 10 గ్రాముల బంగారం ధర రూ.3 లక్షలు, కిలోగ్రాము వెండి ధర రూ.6 లక్షలు దాటవచ్చని కియోసాకి భావిస్తున్నారు. కియోసాకి ఈ సంచలన అంచనా, అమెరికా ఆకాశాన్నంటుతున్న జాతీయ రుణంతో ముడిపడి ఉంది. అమెరికా జాతీయ రుణం త్వరలోనే వి40 ట్రిలియన్లకు చేరుకోవచ్చని ఆయన హెచ్చరించారు. ఈ నెల అంటే ఆగస్టులో బంగారం లేదా వెండిపై పందెం వేయడం తెలివైన పనా కాదా అనే దానిపై కూడా కియోసాకి వివరించారు. ఒక క్రాస్-పోస్ట్‌లో కియోసాకి ఇలా రాశారు. తన సన్నిహిత మిత్రుడు ప్రఖ్యాత ఆర్థిక వ్యాఖ్యాత అయిన జిమ్ రికార్డ్స్ అంచనా ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్సుకు వి10,000 డాలర్లకు చేరవచ్చు. వెండి ధరలు కూడా ఔన్సుకు వి200 డాలర్లకు చేరవచ్చు. ఒక ఔన్సులో 31.1035 గ్రాములు ఉంటాయి. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, భారత మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.3.06 లక్షలు, కిలోగ్రాము వెండి ధర సుమారుగా రూ.6.13 లక్షలు ఉండవచ్చన్నారు.

### ఆగస్టు 2026లో వెండి ఉత్తమ ఎంపిక

రాబర్ట్ కియోసాకి బంగారం, వెండి ధరలు బలంగా పెరుగుతాయని అంచనా వేశారు. కానీ ఈ నెలలో పెట్టుబడిదారులు వెండిలో పెట్టుబడి పెట్టాలని కూడా ఆయన సలహా ఇచ్చారు. శ లో పంచుకున్న ఒక పోస్ట్‌లో ఆగస్టు 2026 నాటి ప్రస్తుత పరిస్థితులలో బంగారం కంటే వెండి ఒక మెరుగైన, అధిక రాబడినిచ్చే ఎంపిక అని తాను భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫియట్ కరెన్సీని కలిగి ఉన్నవారిని కియోసాకి మరోసారి హెచ్చరించారు. ద్రవ్యోల్బణం, విచ్చలవిడిగా కరెన్సీ ముద్రణ జరుగుతున్న ఈ సమయంలో, నగదును నిల్వచేసుకునేవారే అంతిమంగా అత్యధిక నష్టాలను చవిచూస్తారని ఆయన పునరుద్ఘాటించారు. పెరుగుతున్న అమెరికా అప్పులు, తగ్గుతున్న కొనుగోలు శక్తి నేపథ్యంలో, తాము కష్టపడి సంపాదించిన డబ్బును, ఆస్తులను కాపాడుకోవడానికి పెట్టుబడిదారులు ఎలాంటి నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. భారతదేశంలో గత ట్రేడింగ్ సెషన్‌లో 10 గ్రాముల 24-క్యారెట్ల బంగారం ధర రూ.1,56,200గా ఉండగా, కిలోగ్రాము వెండి ధర రూ.2,40,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు వి4,351.01 వద్ద స్వల్పంగా తగ్గి ముగిసింది. వెండి ధరలు 0.33% పెరిగి ఔన్సుకు వి64.68కి చేరాయి.




## అప్పుల నుంచి బయటపడే సీక్రెట్ మీకు తెలుసా..? ఈ ప్లాన్‌తో అప్పుల కుప్పకు గుడ్‌బై..!

నేటి ఆధునిక జీవనశైలిలో ముఖ్యంగా ఐటీ ఉద్యోగులలో మంచి జీతం రాగానే తమ స్థాయికి మించి అప్పులు చేసే ధోరణి పెరుగుతోంది. దీనివల్ల అధిక జువీ×ల భారం, పొదుపు లేకపోవడం, తీవ్రమైన మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రముఖ ఆర్థిక విద్యావేత్తలు అప్పుల భారం నుంచి తప్పించుకోవడం ఎలాగో చిట్కాలు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్థిక నిపుణులు ఒక ఉదాహరణతో వివరిస్తున్నారు. ఒక వ్యక్తికి లక్ష రూపాయల టేక్ హోమ్ జీతం ఉంది. ఆయన రూ.50 లక్షల హోమ్ లోన్ (25 ఏళ్లకు 7.9% వడ్డీతో), రూ.10 లక్షల కార్ లోన్ (6 ఏళ్లకు రూ.18,500 జువీ×), రూ.5 లక్షల పర్సనల్ లోన్ (కొత్త ఫర్నిచర్ కోసం రూ.10,900 జువీ×) కలిగి ఉన్నారు. ఈ అన్ని జువీ×లు కలిపి నెలకు రూ.67,500 అవుతున్నాయి. అంటే ఆయన జీతంలో 68% కేవలం రుణ సేవకే వెళ్తుంది. మిగిలిన రూ.30,000తో జీవన వ్యయాలు గడపాలి. పొదుపునకు అసలు ఆస్కారం లేదు. ఇది చాలా మంది ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితి.

### ఎందుకు ఈ పరిస్థితి?

ఆదాయం పెరగగానే కొందరు అవసరం లేకపోయినా ఖరీదైన వస్తువులు కొనుగోలు చేస్తారు. అప్‌గ్రేడ్‌లు, లగ్జరీల వెంట పడతారు. ఇల్లు కొనేటప్పుడు తమ బడ్జెట్‌ను మించి ఖర్చు చేస్తారు. కొవిడ్ అనంతర కాలంలో తక్కువ వడ్డీ రేట్లకు లభించిన హోమ్ లోన్‌లు, ఆ తర్వాత =దీ× వడ్డీ రేట్లను పెంచడంతో జువీ×లు పెరిగి ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. చాలా మందికి ప్రాపర్టీ విలువ పెరగకుండా, వడ్డీకే అధిక భాగం చెల్లిస్తున్నారనే చేదు నిజాన్ని తెలుసుకుంటున్నారు. ఆర్థిక ప్రణాళిక లేకపోవడం, అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్) లేకపోవడం, ఇన్సూరెన్స్ లేకపోవడం వంటివి ఈ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయి.

### సమస్యకు పరిష్కారం:

1. హోమ్ లోన్ బదిలీ: ప్రస్తుత 7.9% హోమ్ లోన్‌ను తక్కువ వడ్డీ రేటు (ఉదాహరణకు, 7.1% నుండి 7.5%) అందిస్తున్న మరో బ్యాంకుకు బదిలీ చేయండి.

2. అదనపు లోన్: హోమ్ లోన్ బదిలీ చేసేటప్పుడు, అవసరమైతే రూ.50 లక్షలకు బదులుగా రూ.65 లక్షల వరకు తీసుకోండి.

3. ఇతర రుణాలను తీర్చడం: అదనంగా వచ్చిన మొత్తంతో అధిక వడ్డీ రేటు ఉన్న కార్ లోన్, పర్సనల్ లోన్‌లను పూర్తిగా తీర్చండి.

4. జువీ× తగ్గింపు: ఈ విధంగా చేయడం ద్వారా రూ.68,000 ఉన్న జువీ× దాదాపు రూ.48,000కి తగ్గుతుంది. ఇది రూ.20,000 భారీ తగ్గింపు.

5. పొదుపు ప్రారంభం: మిగిలిన రూ.20,000ను అత్యవసర నిధి ఏర్పాటుకు, ఆరోగ్య బీమాకు, పిల్లల భవిష్యత్తుకు లేదా వ్యక్తిగత పెట్టుబడులకు ఉపయోగించుకోవచ్చు.

6. వార్షిక హైక్ వినియోగం: ప్రతి సంవత్సరం జీతం పెరిగినప్పుడు ఆ పెరిగిన మొత్తంలో కొంత భాగాన్ని అప్పులు తీర్చడానికి (అదనపు ప్రిన్సిపల్ చెల్లింపు) లేదా పెట్టుబడులు పెంచడానికి ఉపయోగించండి. దీనివల్ల హోమ్ లోన్ 10-15 సంవత్సరాలలోపు తీరిపోయే అవకాశం ఉంటుంది.

ఆర్థిక ఆరోగ్య సూత్రాలు:

జువీ× పరిమితి: మీ నెలవారీ జీతంలో 30% మించి జువీ×లు ఉండకూడదు.

మొత్తం ఖర్చులు: జీవన వ్యయాలు, గృహ ఖర్చులు, జువీ×లు అన్నీ కలిపి జీతంలో 60-65% లోపే ఉండేలా చూసుకోవాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రణాళిక: ఆర్థిక ప్రణాళికను వీలైనంత త్వరగా ప్రారంభించడం, అవసరమైతే ఆర్థిక సలహాదారులను సంప్రదించడం చాలా ముఖ్యం.

## బోనాల పండగ వేడుకల్లో పాల్గొన్న యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి



**నర్సంపేట టౌన్ ఆగస్టు 16 ప్రజా తీర్పు**

నర్సంపేట మున్సిపల్ ముత్తోజీపేట 2వ వార్డులో నేడు జరిగిన బద్ది పోచమ్మ బోనాల పండగ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ కాంపెల్లి వీణ-విజేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బద్ది పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు వార్డు ప్రజలపై ఉండాలని వారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విరసిల్లాలని అమ్మవారి కృపతో ఈ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిదల నవీన్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, 3వ వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూరషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సందీప్, 9వ వార్డు అధ్యక్షులు మేరుగు కిరణ్, 25వ వార్డు యూత్ అధ్యక్షులు కాట అఖిల్, శంకరభక్తుల శివ, నాడెం కన్నా, కిసరి రాజీవ్, భూక్య గణేష్, చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, ఉప్పుల షాలోమ్, ఆనంద్, వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు..



## అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 16:**

మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం వార్డు పరిధిలోని అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పోచారం మాజీ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పతాక వందనం సమర్పించారు. ఈ కార్యక్రమం అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ ఛాలెంజ్డ పర్సన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారణ చేసి మొక్క ఉపేందర్, అధ్యక్షులు ఆకుల లింగమల్లు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మొక్క ఉపేందర్ మాట్లాడుతూ మాతృభూమిపై మన అంకిత భావాన్ని పునరుద్ధాదించాలని భారత నిర్మాణానికి యువత అంకితభావంతో పనిచేయాలని మన దేశ ప్రగతి సమృద్ధి కోసం కలిసి కృషి చేయాలని ఎంతో ఆచంచల ధైర్య సాహసాలతో పోరాడి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలనిపించిన వీరులకు ఇదే మన అర్పించి అత్యుత్తమైనటువంటి నివ్వాలని స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పిస్తూ ఎందరో కనుమరుగైనటువంటి స్వాతంత్ర సమరయోధులను ఇప్పటి కైనా గుర్తించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆకుల లింగమల్లు తో పాటు, తెలంగాణ విద్యార్థి ఉద్యమకాల చేసిన నాయకుడు మొక్క ఉపేందర్ మహిళా అధ్యక్షురాలు మీసాల లక్ష్మి, మైస మైసయ్య ఎస్.కె అన్వర్ పాషా, భూతం అరుణ, పూజిత, మౌనిక, మండవ గోపి, సీనియర్ నాయకులు చేపూరి కృష్ణయ్య, మాదారపు పూలమ్మ, ప్రభాస్ (మహేష్), వెంకటేష్, బి రాజు గౌడ్, కొల్పుల సంతోష అశోక్, ఎస్ కే మౌలానా, మండల పద్మ, వనిత, అనిత, వెంకటేష్ గొల్ల, ఎలగొండ బిక్షపతి, మర్రి రమణమ్మ, బాలమణి బొడ్డు సుమలత, పిల్లలు పెద్దలు తదితర కాలనీవాసులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దివ్యాంగుల కాలనీలో జెండా వందనాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

## ఏటీఎంలో ఇన్ని పనులు చేసుకోవచ్చా.. ఇన్నాళ్లు ఎలా మిస్ అయ్యాం.. ఇవి తెలుసుకోండి..

ఏటీఎం సెంటర్‌కు వెళ్లడం అంటే.. కార్డు పెట్టడం, పిన్ కొట్టి డబ్బులు డ్రా చేసుకోవడం మాత్రమే అనుకుంటున్నారా.. అయితే మీరు చాలా పెద్ద పొరపాటే పడుతున్నారు.. బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే ఏటీఎం మెషీన్ ద్వారా ఏకంగా 10 రకాల అత్యవసర పనులను చిటికెలో పూర్తి చేసుకోవచ్చని మీకు తెలుసా? ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. ఒకప్పుడు బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలంటే బ్రాంచ్‌కు వెళ్లి, విత్‌డ్రా ఫారం నింపి, గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చోవాల్సి వచ్చేది. ఆ కష్టాలను దూరం చేస్తూ 24 గంటలూ నగదు లావాదేవీలు నిర్వహించుకునేందుకు బ్యాంకులు ప్రవేశపెట్టినవే ఏటీఎమ్. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 2,65,000 పైగా ఏటీఎం కేంద్రాలు ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నాయి. అయితే చాలామంది ఏటీఎంలను కేవలం నగదు విత్‌డ్రా చేసుకోవడానికి మాత్రమే పరిమితం అనుకుంటారు. కానీ వాస్తవానికి ఏటీఎంలలో మరో 10కి పైగా విలువైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

### ఏటీఎంలలో లభించే ఆ 10 కీలక సేవలు ఇవే

క్యాష్ విత్ డ్రా: 24 గంటలూ ఎప్పుడైనా అవసరమైన నగదును సులభంగా డ్రా చేసుకోవచ్చు. క్యాష్ డిపాజిట్: ఆధునిక క్యాష్ డిపాజిట్ మెషీన్ల ద్వారా ఖాతాలోకి నేరుగా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. బ్యాలెన్స్ చెకింగ్ : ఖాతాలో ఎంత నగదు నిల్వ ఉందో స్క్రీన్‌పై చూసుకోవచ్చు. మినీ స్టేట్‌మెంట్: గత కొన్ని లావాదేవీల రసీదును ప్రింట్ రూపంలో పొందవచ్చు. ఏటీఎం పిన్ మార్పు: భద్రతా కారణాల దృష్ట్యా ఎప్పటికప్పుడు డెబిట్ కార్డు పిన్ నంబర్‌ను మార్చుకోవచ్చు లేదా కొత్త పిన్ సెట్ చేసుకోవచ్చు.



## మంత్రి పొన్నం చొరవతో కల్వర్టు కు నిధులు మంజూరు

### నిధులు మంజూరు చేసిన మంత్రికి సర్పంచ్ సంపత్ కృతజ్ఞతలు

**హుస్నాబాద్ ఆగస్టు 16 రవీందర్ ప్రజా తీర్పు**

హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామం నుంచి అక్కన్నపేట మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో వర్షాకాలంలో మత్తడి పడటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రూ.25 లక్షల నిధులు మంజూరు అయ్యాయని గాంధీనగర్ సర్పంచ్ సంపత్ తెలిపారు. ఈ నిధులతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులు తొలగిపోనున్నాయని తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సూచించారు.సమస్యను పరిష్కరించేందుకు రూ.25 లక్షలు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ సర్పంచ్ పోలు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో గ్రామ ఉపసర్పంచ్ పోషవేణి శ్రీశైలం, హుస్నాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నరాజు, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని రాజ్‌కుమార్ గౌడ్, ఆల్ ఇండియా బంజారా నాయకులు భూక్య రమేష్ నాయక్ తదితరులున్నారు.

## ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో జోష్



దేశీయ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు దూసుకు పోతున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికి గాను ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతులు 11 రెట్లు పెరిగి రూ.4.24 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ప్రపంచంలో రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ల తయారీ కేంద్రంగా భాసిల్లుతున్న భారత్..అంతక్రితం ఏడాది రూ.2.59 లక్షల కోట్ల ఎగుమతులు జరిగాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో దేశీయ ఎలక్ట్రానిక్స్ పరికరాలకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణమని విశ్లేషించింది. ఈ రంగంలో 12 లక్షల మంది ఉపాధి పొందుతుండగా, వీరిలో 30 శాతం మంది మహిళలు ఉండటం విశేషం. దేశ జీడీపీలో 14 శాతం వాటా కలిగిన ఎలక్ట్రానిక్స్ రంగానికి ఊతమివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్‌సెంటీవ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. వీటితోపాటు ఎలక్ట్రానిక్స్ కంపొనెంట్ తయారీ స్కీమ్, ఇండియా సెమికండక్టర్ మిషన్‌లను ప్రవేశపెట్టింది. 2024-25లో 47.96 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ గూడ్స్ ఎగుమతి అయ్యాయి. గత నాలుగేండ్లలో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.38 వేల కోట్ల నుంచి రూ.4.24 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ ఫోన్ల తయారీలో 2014-15లో 153వ స్థానంలో ఉన్న భారత్..2025-26లో మాత్రం రెండో స్థానానికి ఎగబాకినట్టు ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. ఉత్పత్తి కూడా 2014-15లో రూ.18 వేల కోట్లుగా ఉండగా, గతేడాది మాత్రం రూ.6.27 లక్షల కోట్లకు చేరకున్నాయి. ఇదే సమయంలో మొబైల్ ఫోన్ల ఎగుమతులు రూ.1,500 కోట్లు ఉండగా, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను 165 రెట్లు పెరిగి రూ.2.59 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగంలో 12 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుండగా, దీంట్లో 30 శాతం మంది మహిళలే ఉండటం విశేషం.

## గౌరవెల్లి ప్రాజెక్టు పై రెండు పార్టీలది ద్వంద్వ వైఖరి

- బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

**హుస్నాబాద్ ఆగస్టు 16 రవీందర్ ప్రజా తీర్పు**




గౌరవెల్లి ప్రాజెక్టు పై రెండు పార్టీలకు ద్వంద్వ వైఖరి అని, నీళ్ళు ఇవ్వడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలం చెందాయని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో గతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి అనుమతులు తీసుకోకుండా ప్రాజెక్టు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని, ఇట్టి ప్రాజెక్టును ఒక టీఎంసీ నుండి 9 టి.ఎం.సి లకు పెంచి సరైన డిపిఆర్ లేకుండానే నిర్మాణం చేశారని అన్నారు.మా ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ఆపే వాళ్లు ఉన్నారా?అనుకుని మొండి వైఖరితో ముందుకు వెళ్లి కొంతమంది రైతులు ప్రాజెక్టు అధిక సామర్థ్యం పెంచడం వల్ల ప్రాజెక్టు పరిధిలో ఉన్న అడవి, చాలా జంతువులకు ఆవాసం లేకుండా అవుతున్నదని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేసి ఆపడం జరిగిందని చెప్పారు.ఒక ఇల్లు కట్టుకున్న, ఏదైనా ఇండస్ట్రీ స్థాపించిన పర్మిషన్ తీసుకుని నిర్మాణం చేస్తాం. మరి వందల కోటతో నిర్మిస్తున్న ప్రాజెక్టుకు ఎన్జీటీ పర్మిషన్ ఎందుకు తీసుకోలేదు అని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబును ప్రశ్నించారు?గత ఎన్నికల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్ల లబ్ది కొరకే మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు ప్రాజెక్టులో ట్రయల్ రన్ తో కొంత వాటర్ నింపడం జరిగింది. వందల కోట్లతో నిర్మించి రైతులకు ఒక్క నీటి బొట్టు ఇవ్వకుండానే బీఆర్ఎస్ నాయకులు అదిగో పులి అన్నట్లు? గొర్రెలు కోసి సంబరాలు చేసుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.450 కోట్లు వచ్చాయని, మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకునీ వచ్చాడని అంబేద్కర్ చౌరస్తాలో స్వీట్లు పంచుకున్నారు. సంబరాలు చేసుకున్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉండగా ఎలా సంబరాలు చేసుకుంటారని అడిగారు. కాలువలు లేవు, భూసేకరణ లేదు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లకు దగ్గరకి వస్తుంది. ఒకవైపు ప్రస్తుతం హుస్నాబాద్ కరువు కాటకాలతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నది. రైతులను ఒప్పించి కేసు విత్ డ్రా చేయించక ముందే ప్రజలను ,రైతులను ఎన్నికలలో లబ్ది పొందేందుకు మభ్యపెడుతున్నారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు 13 సంవత్సరాలు గడుస్తున్న మెట్ట ప్రాంత రైతులకు నీళ్ల ఇవ్వడంలో దారుణంగా విఫలం కావడం జరిగింది. ఒకరి మీద ఒకరు ప్రెస్ మీట్ లు పెట్టుకోవడం కాదు ముందు రైతులకు నీళ్ల ఇవ్వాలి అని అడగటం జరుగుతుంది. ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలుపుల రాజు, ఎలగందుల శంకర్, దేగల వెంకటేష్ ,మారెపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సగం వాన.. సగం ఆట.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 460/9

- రెండో రోజు పుంజుకున్న లంక స్పిన్నర్లు
- మెరిసిన ప్రభాత్, నువాంత
- ఆదుకున్న జురెల్



గాలె : శ్రీలంకతో గాలెలో జరుగుతున్న తొలి టెస్టులో మొదటి రోజు రాణించిన భారత బ్యాటర్లు రెండో రోజు తడబడ్డారు. దేవ్‌దత్ పడిక్కల్ (230 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్‌తో 167) జోరును కొనసాగించినా ధృవ్ జురెల్ (68 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 51) మినహా మిగిలిన బ్యాటర్లు తేలిపోవడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 460/9తో నిలిచింది. వర్షం కారణంగా 43 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైన మ్యాచ్‌లో భారత్.. 112 రన్స్ చేసి 7 వికెట్లు కోల్పోయింది. మొదటి రోజు అంతగా ప్రభావం చూపని లంక స్పిన్నర్లు ప్రభాత్ జయసూర్య (4/109), నువాంత కేశర (3/175) పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుని చెలరేగి గిల్ సేనను కట్టడిచేయడంలో సఫలీకృతమయ్యారు.

### స్పిన్నర్ల జోరు

288/2తో రెండో రోజు ఇన్నింగ్స్‌ను మొదలెట్టిన భారత్.. ఆరంభంలోనే రిషభ్ పంత్ (39) వికెట్ కోల్పోయింది. నువాంత బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన పంత్.. టైమింగ్ మిస్ అవడంతో మిడాఫ్ వద్ద దినుష అద్భుతమైన డైవ్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. తొలి రోజు కండరాలు పట్టేడయంతో క్రీజు వదిలిన కేఎల్ రాహుల్ (82).. పంత్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినా అతడు నాలుగు పరుగులు మాత్రమే జోడించి కేశర బౌలింగ్‌లో షార్ట్‌లెగ్ వద్ద నిషాన్ చేతికి చిక్కాడు. మరో ఎండ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్ జోరును కొనసాగించిన పడిక్కల్.. అసిత ఫెర్నాండో బౌలింగ్‌లో బౌండరీతో 150 మార్కును చేరుకున్నాడు. కానీ కొద్దిసేపటికే జయసూర్య బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. సీనియర్ బ్యాటర్ రవీంద్ర జడేజా (13) ఆదుకుంటాడని భావించినా కేశర మరోసారి మాయ చేసి అతడికి చెక్ పెట్టాడు. టీ విరామం తరవాత అతడు.. జడ్డూను ఎల్బీగా వెనక్కి పంపడంతో భారత్ ఆరో వికెట్ కోల్పోయింది.

### ఆదుకున్న జురెల్

లంక స్పిన్నర్లు విజృంభిస్తుండటంతో వెంటవెంటనే వికెట్లు కోల్పోయిన భారత్‌ను జురెల్, మానవ్ సుతార్ (24) ఆదుకున్నారు. నిలకడగా ఆడిన ఈ జోడీ.. లంక స్పిన్ ద్వయాన్ని నిలువరించి ఏడో వికెట్‌కు 66 బంతుల్లోనే 55 రన్స్ జోడించి భారత్‌ను మెరుగైన స్థితిలో నిలిపింది. లాహిరు ఓవర్లో జురెల్ రెండు బౌండరీలు బాదగా, మానవ్ ఓ ఫోర్ కొట్టడంతో భారత్ 400 రన్స్ మార్కును దాటింది. నువాంత ఓవర్లో డబుల్‌తో 66 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకున్న జురెల్.. జయసూర్య బౌలింగ్‌లో స్లిప్స్ వద్ద కెప్టెన్ ధనంజయ సూపర్ క్యాచ్‌తో ఔట్ అయ్యాడు. జురెల్ నిష్క్రమణ అనంతరం సిరాజ్ (11), మానవ్ కూడా పెవిలియన్ చేరడంతో భారత్ రెండో రోజే ఆలౌట్ అవుతుందా? అనిపించింది. కానీ కుల్‌దీప్ (12 బ్యాటింగ్), ప్రసిద్ధ్ (1 బ్యాటింగ్) లంకకు ఆ అవకాశాన్నివ్వలేదు.



సంక్షిప్త స్కోర్లు
భారత్: తొలి ఇన్నింగ్స్‌లో 116 ఓవర్లకు 460/9 (పడిక్కల్ 167, జురెల్ 51, ప్రభాత్ 4/109, నువాంత 3/175)

### తొలి సెషన్ వర్షార్పణం

రెండో రోజు వర్షం కారణంగా తొలి సెషన్ తుడిచిపెట్టుకుపోయింది. గాలెలో ఆదివారం ఉదయం నుంచే మొదలైన వాన.. ఆగుతూ, కురుస్తూ ఆటకు తీవ్ర అంతరాయం కల్గించింది. ఎట్టకేలకు మధ్యాహ్నానికి వరుణుడు శాంతించినా వెట్ ఔట్‌ఫీల్డ్‌తో పాటు వెలుతురు లేమి కారణంగా ఆట సాధ్యమవలేదు. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు మ్యాచ్ ఆరంభమైంది.





## అమ్మాయిల పోరు డ్రా

హాకీ ప్రపంచకప్‌లో టైటిల్ వేటను భారత మహిళల జట్టు డ్రాతో ఆరంభించింది. పూల్-డీలో భాగంగా ఆదివారం ఇక్కడ ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో భారత్.. చైనాతో పోరును 2-2తో డ్రాగా ముగించింది. మూడో క్వార్టర్ దాకా మ్యాచ్‌లో ఆధిక్యం సాధించి గెలుపు దిశగా సాగిన మన అమ్మాయిలు.. ఆ తర్వాత ప్రత్యర్థికి గోల్ సమర్పించుకుని డ్రాతో సంతృప్తిపడాల్సి వచ్చింది. భారత్ తరఫున నవ్‌నీత్ కౌర్ (8వ నిమిషంలో), దీపికా (26వ) గోల్స్ చేయగా చైనా నుంచి ఝూంగ్ యింగ్ (14వ), మా నింగ్ (39వ) గోల్స్ సాధించారు. తర్వాతి మ్యాచ్‌లో భారత్ ఈనెల 18న దక్షిణాఫ్రికాతో తలపడనుంది. కాగా పురుషుల విభాగంలో భారత్.. తమ రెండో మ్యాచ్‌లో సోమవారం ఇంగ్లండ్‌తో ఆడనుంది.

## భళా బంగ్లా.. తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై చరిత్రాత్మక విజయం



రెండు దశాబ్దాల తర్వాత (23 ఏండ్లు) ఆస్ట్రేలియాలో టెస్టు ఆడేందుకు వెళ్లిన బంగ్లాదేశ్ చరిత్ర సృష్టించింది. హేమాహేమీలతో కూడిన ఆసీస్‌ను సొంతగడ్డపై ఓడించి చరిత్రాత్మక విజయాన్ని నమోదుచేసింది. 'అసలు మీరు మూడు రోజులైనా ఆడతారా?' అని కంగారూ మీడియా గేలి చేసినా వారికి గెలుపుతోనే దిమ్మతిరిగిపోయే సమాధానమిచ్చింది. డార్విన్ వేదికగా నాలుగు రోజుల్లోనే ముగిసిన తొలి టెస్టులో బంగ్లా.. ప్రత్యర్థిపై 9 వికెట్ల తేడాతో నెగ్గి తమ క్రికెట్ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విజయాన్ని సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో కామెరూన్ గ్రీన్ (104) సెంచరీతో ఆదుకున్నా ఆస్ట్రేలియాను 284 రన్స్‌కే కట్టడిచేసిన పర్యాటక జట్టు.. కంగారూలను తమ ఎదుట నిలిపిన 57 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. మెహిదీ హసన్ మిరాజ్ (5/66) ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఆస్ట్రేలియా గడ్డపై టెస్టుల్లో బంగ్లాకు ఇదే తొలి విజయం కాగా ఓవరాల్‌గా రెండోది. ఈ మ్యాచ్‌లో 9 వికెట్లు పడగొట్టిన బంగ్లా యువ పేసర్ హసన్ మహ్మద్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఓవర్ నైట్ స్కోరు 161/4తో నాలుగో రోజు ఆరంభించిన ఆసీస్‌కు తొలి సెషన్‌లోనే మిరాజ్ చుక్కలు చూపించాడు. మొదట కేరీ (30)ని బుట్టలో వేసుకున్న అతడు.. ఆ తర్వాత వెబ్‌స్టర్ (5)నూ బౌల్డ్ చేశాడు. అదే ఊపులో కెప్టెన్ పాట్ కమిన్స్ (8)నూ బోల్తా కొట్టించి కంగారూలు కోలుకోకుండా చేశాడు. మరో ఎండ్‌లో గ్రీన్ పోరాడుతున్నా అతడికి సాయమందించేవారు కరువయ్యారు. స్టార్క్ (18) కొంతసేపు ప్రతిఘటించినా లంచ్ తర్వాత టస్కిన్ అతడికి చెక్ పెట్టాడు. గ్రీన్ శతకం చేశాక హసన్ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

## రవితేజ ఇరుముడి 'మల్లెపూల పల్లకి' సాంగ్ వచ్చేసింది.. గూస్ బంప్స్ తెప్పిస్తోన్న లిరికల్ వీడియో



మాస్ మహరాజా రవితేజ తన పంథాకు భిన్నంగా నటిస్తోన్న చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో 'అయ్యప్ప స్వామి' నేపథ్యం కూడా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి 'మల్లెపూల పల్లకి' సాంగ్ ను రిలీజ్ చేశారు మేకర్స్. రవితేజ, శివ నిర్వాణ కాంబినేషన్‌లో వస్తున్న 'ఇరుముడి' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన టీజర్స్, ట్రైలర్ సినీ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ట్రైలర్ రిలీజైన తర్వాత ఇరుముడి సినిమాపై పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడు దీనిని కొనసాగిస్తూ అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ది మోస్ట్ అవైటెడ్ సాంగ్ 'మల్లెపూల పల్లకి ' పాటను రిలీజ్ చేశారు మేకర్స్. ఆదివారం (ఆగస్టు16) రాత్రి ఇరుముడి సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్ జరగ్గా, ఈ వేడుకలోనే ఈ అయ్యప్ప స్వామి పాటను విడుదల చేశారు మేకర్స్. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అయ్యప్ప స్వామి సాంగ్స్ స్పెషలిస్ట్ దప్పు శ్రీను ఈ పాటను అద్భుతంగా ఆలపించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చారు. అలాగే చౌడం శ్రీనివాసరావు (వాసు) అందించిన సాహిత్యం పాటను ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. ఇక ప్రముఖ డాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అందించిన జానపద.. భక్తి శైలి స్టెప్పులకు రవితేజ తనదైన శైలి మాస్ గ్రేస్‌తో ప్రాణం పోశాడు. కొద్ది నిమిషాల క్రితమే రిలీజైన ఈ పాట ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా భారీ వ్యూస్ రాబడుతోంది. కాగా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మిస్తున్నారు. రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## నల్ల చీరలో ఎర్రపూలు అందంగా రాశీ



## ముంబైలో క్లాసిక్ లవ్‌స్టోరీ?

తెలుగమ్మాయి శ్రీలీల దక్షిణాదిన సినిమాలు తగ్గించింది. దానికి కారణం విజయాలు లేక కాదు. ప్రస్తుతం ఈ ముద్దుగమ్మ కాన్సన్ట్రేషన్ అంతా బాలీవుడ్ పైనే. సాధారణంగా బాలీవుడ్ సినిమాలు ఏండ్ల తరబడి నిర్మాణాలు జరుపుకుంటూ ఉంటాయి. అందుకే.. కాల్‌షీట్స్ మధ్య క్లాష్ రాకుండా తాను ఎంతో నమ్మకం పెట్టుకున్న 'ఆషీకీ 3' సినిమాకు వీలైనంత ఎక్కువ కాల్‌షీట్స్ ఇచ్చి, శ్రద్ధంతా ఆ సినిమాపైనే పెట్టింది శ్రీలీల. యూత్‌ని టార్గెట్ చేస్తూ.. విజువల్ వండర్‌గా, అద్భుతమైన మ్యూజిక్‌తో ఓ దృశ్యకావ్యంగా దర్శకుడు అనురాగ్ బసు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. బాలీవుడ్‌లోనూ క్లాసిక్ లవ్‌స్టోరీ వచ్చి చాలా కాలమైంది. ఈ నేపథ్యంలో 'ఆషీకీ 3'పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇందులో శ్రీలీల పాత్ర కీలకంగా ఉంటుందట. అందుకే నటన విషయంలోనూ, లుక్స్ విషయంలోనూ ఆమె ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నదట. కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ముంబైలో వేసిన భారీ సెట్స్‌లో వైభవంగా మొదలైంది. ఈ షెడ్యూల్‌లో కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలతోపాటు, రెండు పాటలను కూడా చిత్రీకరించనున్నారు. 'బాలీవుడ్ తెరపై సత్తా చాటేందుకు 'ఆషీకీ 3'నే శ్రీలీలకు బలమైన వేదిక' అంటూ ఆమె అభిమానులు సైతం అభిప్రాయపడుతున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, RNI Reg no. APTEL/2001/5268 printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020